# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

11.10.2025
శనివారం Saturday

సంపుటి (volume): 1
సంచిక (Issue): 112

పేజీలు : 12
Pages : 12

వెల రూ.2.00

Published from : Hyderabad
Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




## దీపావళికి బాణాసంచా కాల్చనివ్వండి

**సుప్రీంను అభ్యర్థించిన రాష్ట్రాలు**

పర్యావరణహితమైన బాణసంచా కాల్చడానికి దీపావళి రోజు రాత్రి 8 నుండి 10 గంటల వరకు అనుమతి ఇవ్వాలని ఢిల్లీ, ఎన్సీఆర్ రాష్ట్రాలు సుప్రీంకోర్టును కోరాయి. పిల్లలు పండుగ జరుపుకోవడానికి, సంతోషంగా గడపడానికి ఈ అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

వివరాలు 4వ పేజీలో

## మరియా కొరీనాకు 'నోబెల్'



- వెనెజులా మహిళకు దక్కిన శాంతి బహుమతి
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నకు మొండిచేయి

02





సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు

## తక్షణం చెక్

- రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్ విడుదల
- సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

02



ఎనిమిదేళ్ల చిన్నారిపై

## లైంగికదాడి

- హైదరాబాద్‌లో దారుణ ఘటన
- సోదరుడి ముందే బాలికపై ఘాతుకం

02

# హైడ్రా భారీ ఆపరేషన్

**5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు**

**భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా**

హైడ్రా మరో భారీ ఆక్రమణను తొలగించింది. బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం బారీ బందోబస్తు మధ్య తొలగించింది.

**హైదరాబాద్, అక్టోబర్ 10:** గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు నిర్మించాడు.

మిగతా 2 లో



## హైడ్రా చర్యలతో దడ

**మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటీ సీఎం**

**హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి విక్రమార్క**

హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు.



2



## డీజీపీ ఎదుట మావోయిస్టుల లొంగుబాటు

ముగ్గురు కీలక నేతలు లొంగినట్లు వెల్లడి

.. వివరాలు 2లో

## డ్రగ్స్‌దందా డబ్బులు ఆఫ్రికాకు..

- హవాలా రూపంలో తరలింపు
- రూ.3కోట్లు స్వాధీనం



.. వివరాలు 2లో

## భారత్ వ్యతిరేక చర్యలను అనుమతించం

తాలిబాన్ విదేశాంగ మంత్రి



.. వివరాలు 2లో

## ఆ పార్టీల జీన్స్ ఒక్కటే



3

- బీసీలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్
- జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం
- పార్టీ నేతల సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు రామ్



## బీసీ రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బీజేపీ

3

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

## చిత్తశుద్ధిలేని కాంగ్రెస్

ప్రజాక్షేత్రంలో పరువు తీసుకుందన్న ఈటెల

3





## కొట్లాడడమే జాగృతి లక్ష్యం

ఇచ్చిన హామీల కోసం ప్రభుత్వంతో పోరాటం

జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపు

3

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జలమండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణకుగురైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో, శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు అక్కడికి చేరుకుని అక్రమ నిర్మాణాలను తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. కాగా, వీఆర్ ఇన్‌ఫ్రా పార్థసారథి, ఆయన కుమారుడు విజయ్ భార్గవా భూమిని కబ్జా చేసినట్టు తెలిసింది.



# ఎనిమిదేళ్ల చిన్నారిపై లైంగికదాడి



**హైదరాబాద్, అక్టోబర్ 10:** హైదరాబాద్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. గంజాయి మత్తులో ఓ దుండగుడు 8 ఏళ్ల చిన్నారిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. దంపతులు హైదరాబాద్ సైదాబాద్ పరిధిలోని సింగరేణి కాలనీలో కూతురు(8), కుమారుడు(7) లతో నివసిస్తూ, కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. దంపతులిద్దరు కూలీ పనులకు వెళ్లిన సమయంలో ఇద్దరు చిన్నారులను ఇంటికి పిలిచాడు ఓ యువకుడు. సోదరుడి ముందే బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాలిక అనారోగ్యానికి గురవ్వగా, తల్లిదండ్రులు చిన్నారి తమ్ముడిని నిలదీశారు. దీంతో ఆ బాలుడు జరిగిన విషయాన్ని చెప్పాడు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహాయంతో సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# మావోయిస్టుల లొంగుబాటు

**ముగ్గురు కీలక నేతలు లొంగినట్లు వెల్లడి**




**హైదరాబాద్, అక్టోబర్10 :** తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట మావోయిస్టు కీలక నేతలు లొంగిపోయారు. కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోనీ (ఛత్తీస్‌గఢ్) మావోయిస్టు పార్టీ నుంచి బయటికొచ్చి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. ఈ ముగ్గురూ మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులు. సిద్దిపేట జిల్లాకు చెందిన కుంకటి వెంకటయ్య 1990లో పీడబ్ల్యూడీ ఏర్పాటు చేసిన రైతు కూలీ సభలకు హాజరై.. అదే ఏడాది అజ్ఞాతంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీజీపీ వివరాలు వెల్లడించారు. పిడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి 35 ఏళ్లపాటు వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపును అందుకుని.. జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగరం మండలం తాటికాయల గ్రామానికి చెందిన మొగిలిచర్ల వెంకటరాజు(45) .. 11 ఏళ్ల వయసులోనే విప్లవగీతాలకు ఆకర్షితుడై మావోయిస్టు ఉద్యమంలో చేరారు. 1993లో నర్సంపేట దళంలో రిక్రూట్ అయి రాష్ట్రస్థాయి కమిటీలో వివిధ హోదాల్లో పనిచేశారు. మావోయిస్టులతో వచ్చిన సైద్ధాంతిక విభేదాల కారణంగా, పోలీసులు ఇచ్చిన పిలుపును అందుకుని అతని భార్య తోడెం గంగతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఇటీవల కాలంలో 403 మంది మావోయిస్టులు పోలీసులు ఎదుట లొంగిపోయారని డీజీపీ తెలిపారు.

# డ్రగ్స్ దందా డబ్బులు ఆఫ్రికాకు..

**హైదరాబాద్, అక్టోబర్ 10:** రాష్ట్రంలో డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ మరో ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. నైజీరియా డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్‌ను ఛేదించింది. డ్రగ్స్ దందాకు సంబంధించి రూ.3 కోట్ల హవాలా డబ్బును ముంబయిలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ ముఠాల డబ్బు బదిలీ చేస్తున్న దగ్గారం ప్రజాపతి అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు 25 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నకిలీ పాస్‌పోర్ట్‌లతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్ మనీ లాండరింగ్ చేస్తున్న కింగ్‌పిన్ దగ్గారం ప్రజాపతిని ఈగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబైలో రూ.3 కోట్ల హవాలా డబ్బును ఈగల్ బృందం స్వాధీనం చేసుకుంది. నైజీరియా డ్రగ్ క్వారంటెల్‌కు డబ్బు సరఫరా చేసిన నెట్వర్క్‌ని పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. నకిలీ పాస్‌పోర్ట్‌లతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు ఈగల్ పోలీసులు గుర్తించారు.

# బీజేపీ కార్యకర్త ఆత్మహత్య



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 10:** యాదాద్రి జిల్లాలో ఓ బీజేపీ కార్యకర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బీబీనగర్ పెద్ద చెరువులో దూకి ఉప్పల్‌కు చెందిన బీజేపీ కార్యకర్త రెవల్లి రాజు ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఈ ఆత్మహత్యకు గల కారణం అతను తన తల్లిని కొట్టడమే. కుటుంబంలో తలెత్తిన వివాదం కారణంగా రాజు తల్లిపై భౌతిక దాడికి పాల్పడ్డాడు. తన తల్లి కొట్టొద్దని వేడుకున్నా సరే విచక్షణ కోల్పోయి తల్లిని చెంప మీద కొట్టాడు. కాలితో తన్నాడు. అయితే ఈ సమయంలో అక్కడున్న వారు వారిస్తున్నా రాజు మాత్రం పట్టించుకోలేదు. ఈ తతాంగాన్నంతా వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో క్షణాల్లోనే వైరల్‌గా మారింది. వీడియో వైరల్ కావడంతో తన పరువు పోయిందని.. తాను నలుగురిలో తల ఎత్తుకుని తిరగలేనంటూ మనోవేదనకు గురయ్యాడు. సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు బీజేపీ కార్యకర్త రాజు. ఆయన మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని భువనగిరి ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్లో మృతుడి భార్య మహిమ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

**మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటీ సీఎం**

**హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి**



**హైదరాబాద్, అక్టోబర్ 10:** హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం మార్చబోతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలిసేలా దీని నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం బాధ్యత నరెడ్కోపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని చెప్పారు. నరెడ్కో ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి విక్రమార్క శుక్రవారం ప్రారంభించారు. నరెడ్కో బ్రౌచర్‌ను వారు ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఇందులో పలు స్థిరాస్తి సంస్థల స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని ప్రచారం చేశారు. రాయదుర్గంలో ఎకరా రూ.177 కోట్ల ధర పలకడంతో నగర అభివృద్ధి ఎలా దూసుకుపోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పర్యావరణ పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తున్నాం. భవిష్యత్తులో అన్నీ ఇవే ఉంటాయి. వీటికి పన్ను మినహాయింపులు కూడా ఇచ్చాం. మురుగునీటిని శుద్ధి చేయడానికి రూ.4 వేల కోట్ల వ్యయంతో ఎస్టీపీలను నిర్మించబోతున్నాం. నగరం నలువైపులా మెట్రోను విస్తరిస్తున్నాం. విద్య, వైద్య రంగంపై మరింత దృష్టిసారిస్తున్నాం. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో 100 స్కూళ్లను నిర్మించబోతున్నాం. ఇప్పటికే ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయి. నరెడ్కో ప్రతినిధులు సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్య రంగంపై పెద్దమొత్తంలో ఖర్చు చేయండి. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కావొద్దు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయండి. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లు, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు.

# సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు తక్షణం చెక్

**రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్ విడుదల ● సీఎం కీలక నిర్ణయం**



**హైదరాబాద్, అక్టోబర్ 10:** సంక్షేమ హాస్టళ్లలో తరచూ వస్తున్న సమస్యలకు తక్షణం చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన విడుదల చేశారు. ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ. 20 కోట్లు.. అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్ల చొప్పున ఫండ్స్ రిలీజ్ చేశారు. ఈ ఎమర్జెన్సీ ఫండ్స్ వినియోగించే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి దాఖలు పడేలా జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేశారు. హాస్టల్స్‌లోని సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ తరహా ప్రత్యేక ఫండ్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గురుకులాలు, హాస్టళ్లలో తరచూ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అవి మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు స్పందించి.. నిధుల లేమి వల్లే ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఫిజికల్ ఇన్‌ఫ్రాస్టేక్చర్, ఫుడ్, హెల్త్, టీచింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచన చేసినట్లు తెలుస్తుంది.

# అఫ్గన్ గడ్డపై భారత్ వ్యతిరేక చర్యలను అనుమతించం

**తాలిబాన్ విదేశాంగ శాఖ మంత్రి అమిర్ ఖాన్ ముత్తకీ**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** అఫ్ఘాన్ భూభాగంలో ఇతర దేశాలకు వ్యతిరేకంగా ఎలాంటి కార్యకలాపాలను అనుమతించబోమని తాలిబాన్ విదేశాంగ శాఖ మంత్రి అమిర్ ఖాన్ ముత్తకీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న ఆయన మీడియా సమావేశంలో పాక్‌ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్ఘానిస్థానీల ధైర్యసాహసాలకు పరీక్ష పెట్టొద్దని కూడా గట్టి వార్నింగ్ ఇచ్చారు. కాబుల్‌లోని తెహ్రీక్ ఏ తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులను టార్గెట్ చేస్తూ పాక్ దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో ఆయన ఈ హెచ్చరిక చేశారు. అయితే, అఫ్ఘాన్ కేంద్రంగా చేసుకుని తమపై దాడులు చేస్తున్న ఉగ్రవాదుల తీరుతో సహనం నశించి ప్రతి దాడి చేస్తున్నామని పాక్ పేర్కొనడం గమనార్హం. పాక్ దాడులపై అఫ్ఘాన్ మంత్రి ముత్తకీ స్పందించారు. 'సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాలపై దాడులు జరిగినట్టు తెలుస్తోంది. పాక్ తప్పు చేస్తోంది. దాదాపు 40 ఏళ్ల తరువాత అఫ్ఘానిస్థాన్‌లో శాంతి నెలకొంది. అభివృద్ధి కనిపిస్తోంది. ఈ సమయంలో మా ధైర్యసాహసాలను పరీక్షించే ప్రయత్నం చేయొద్దు. ఇలా చేస్తే ఏం జరుగుతోందో రష్యా, అమెరికా, నాటోలను వెళ్లి అడగొచ్చు. అఫ్ఘాన్‌తో గేమ్స్ వద్దని వారు చెబుతారు' అని ముత్తకీ వార్నింగ్ ఇచ్చారు. సీమాంతర ఉగ్రవాదం అంశంలో గత కొన్ని నెలలుగా పాక్, అఫ్ఘానిస్థాన్ మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో తాలిబన్ ప్రభుత్వం భారత్‌కు దౌత్య బంధాలు మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నించడం పాక్‌కు కంటగింపుగా మారింది. తాము పూర్తి మద్దతు ఇస్తామని భారత విదేశాంగ శాఖ మంత్రి భరోసా ఇచ్చారు.

# అలకబూనిన అంజన్ కుమార్ యాదవ్

**బుజ్జగించిన కాంగ్రెస్ పెద్దలు**

**కలసి పనిచేయాలని నిర్ణయం**



**హైదరాబాద్, అక్టోబర్ 10:** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో అలకబూనిన మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్‌ను ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ బుజ్జగించారు. అంజన్‌కుమార్ ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. ఏ పరిస్థితుల్లో టికెట్‌ను వేరే వాళ్లకు కేటాయించాల్సి వచ్చిందనే విషయాన్ని ఆయనకు వివరించారు. అనంతరం అంజన్‌తో పాటు పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ చర్యలతో మనస్తాపానికి గురైనట్లు అంజన్‌కుమార్ యాదవ్ తెలిపారు. కష్టకాలంలో పార్టీ వెంట ఉన్న తనను ఇప్పుడు పక్కనపెడతారా? అని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో నేను చాలా సీనియర్ నేతను. నేనెప్పుడూ ఓడిపోలేదు.. అందరూ కలిసి ఓడగొట్టారు. నాకు టికెట్ ఇస్తే గెలిచేవాడిని. కరోనాతో వెంటిలేటర్‌పై వైద్యం చేయించుకున్నా. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేశాను. కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టాను. రెండు సార్లు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశాను. రాహుల్‌గాంధీ ప్రధాని కావడమే నా ముఖ్య ఉద్దేశం అని అంజన్‌కుమార్ అన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అందరూ జూబ్లీహిల్స్‌లో అంజన్‌కుమార్ యాదవ్ పోటీచేయాలని భావించారని.. అధిష్ఠానం వేరేవాళ్లకు టికెట్ కేటాయించిందన్నారు. కరోనా సమయంలో అంజన్‌కుమార్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని.. ఆయన కూడా కరోనా బారిన పడ్డారని చెప్పారు. నగరంలో కాంగ్రెస్‌కు పెద్దదిక్కుగా ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుస్తుందని, అంజన్ సారథ్యంలోనే ఎన్నికల్లో పార్టీ ముందుకు వెళ్తుందని తెలిపారు. ఉప ఎన్నికలో అందరం కలిసి పనిచేస్తామని పొన్నం పేర్కొన్నారు.

# ఆ పార్టీల జీన్స్ ఒక్కటే

- బీసీలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్
- జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం
- పార్టీ సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు రామ్



**హైదరాబాద్, అక్టోబర్ 10:** బీసీలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని భారత రాష్ట్ర సమితి గతంలో చెప్పింది.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్యకర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయాలి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలని రామచందర్‌రావు కోరారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికలు ఎలా కేటాయిస్తున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ దేవాలయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. నగరంలో హిందువులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లేవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని రాంచందర్ రావు ఉద్ఘాటించారు. ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు.

# రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం

## పోలీసులపై చర్యలకు మానవహక్కుల కమిషన్ ఆదేశం

నల్గొండ,అక్టోబర్ 10: దామరచర్ల మండలం వాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యూరియా కోసం ధర్నా చేసినందుకు గిరిజన రైతు సాయి సిద్దును పోలీసులు విచక్షణారహితంగా కొట్టిన విషయం తెలిసిందే. అయితే అతనిపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, సాయి సిద్ధు భార్యను కులం పేరుతో దూషించారని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు సామాజికవేత్త రేవంత్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన జాతీయ మానవ హక్కుల కమిషన్ పోలీసులపై చర్యలు తీసుకుంది. సాయి సిద్ధుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని ఎస్పీకి మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ సంఘటనపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వెల్లడించింది.



# ఏసీబీ వలలో చిక్కిన లాలాగూడ విద్యుత్ అధికారి

## 15వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత



**హైదరాబాద్, అక్టోబర్ 10:** తెలంగాణలో ఏసీబీ అధికారులు దూకుడు పెంచారు. అవినీతికి పాల్పడిన ప్రభుత్వ అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటున్నారు. తాజాగా శుక్రవారం హైదరాబాద్ లాలాగూడ సబ్‌డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ భూమిరెడ్డి సుధాకర్ రెడ్డిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రూ.15 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ సిటీ రేంజ్ యూనిట్-2 అధికారుల చేతిలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబట్టారు. సింగిల్ ఫేజ్ మీటర్ నుంచి త్రీ ఫేజ్ మీటర్ అప్‌గ్రేడ్ కోసం ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేశాడు సుధాకర్ రెడ్డి. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. పక్కా ప్లాన్ ప్రకారం.. ఫిర్యాదు దారు నుంచి లంచం స్వీకరించిన వెంటనే ఏసీబీ అధికారులు నగదు స్వాధీనం చేసుకున్నారు. భూమిరెడ్డి సుధాకర్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అలాగే శుక్రవారం ఉదయం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్‌లో ఇందిరమ్మ బిల్లు శాంక్షన్ కోసం పంచాయతీ సెక్రటరీ అనిల్ 10 వేలు డిమాండ్ చేశాడు. మధురానగర్‌లో ఉండే శ్రీకాంత్ నుంచి రూ.10 వేలు పంచాయతీ సెక్రటరీ తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గురువారం నల్గొండ జిల్లాలో కూడా ఏసీబీ రైడ్స్‌లో ఏకంగా తహసీల్దార్ దొరికిపోయాడు. భూమిని మ్యుటేషన్ చేసేందుకు రూ. 10 లక్షలు డిమాండ్ చేసి.. మొదటి విడత కింద రూ. 2 లక్షలు తీసుకున్న నల్గొండ జిల్లా చిట్యాల తహసీల్దార్ కృష్ణను ఏసీబీ ఆఫీసర్లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న సంగతి తెలిసిందే.

# వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

**పెద్దపల్లి, అక్టోబర్10:** తెలంగాణ వ్యాప్తంగా చైన్ స్నాచింగ్ కేసులు ఎక్కువవుతున్నాయి. ఒంటరిగా వెళ్తున్న మహిళలను, వృద్ధురాళ్లను టార్గెట్ గా చేసుకుని చైన్లు లాక్కెళ్ళుతున్నారు. కొందరు మాయమాటలు చెప్పి నమ్మించి బంగారు చైన్లు లాక్కెళ్తున్నారు. తాజాగా శుక్రవారం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధురాలిని పెన్షన్ వచ్చిందని నమ్మించి మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు ఎత్తుకెళ్లాడు ఓ దుండగుడు. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా ధర్మారంలో చోటు చేసుకుంది. ధర్మారం మండల కేంద్రానికి చెందిన బుదారపు శంకరమ్మ(67) ఉదయం ధర్మారం మెయిన్ రోడ్డులో నడుచుకుంటూ వెళ్తుండగా ఓ వ్యక్తి వచ్చి పరిచయం చేసుకున్నాడు. నీకు రూ. 4000 రూపాయల పెన్షన్ మంజూరు అయ్యిందని ఫోటో అప్లోడ్ చేయాలని నమ్మించి వృద్ధురాలిని పక్కకు తీసుకెళ్లాడు. మెడలోని బంగారు పుస్తెల తాడు ఫోటోలో కనిపిస్తే పెన్షన్ రాదని చెప్పడంతో శంకరమ్మ తన పుస్తెల తాడు తీసి అతని చేతిలో పెట్టింది. దీంతో ఒక్కసారిగా సదరు వ్యక్తి బంగారు పుస్తెల తాడు తీసుకుని పరారయ్యాడు. దీంతో లబోదిబోమంటూ మోసపోయిన వృద్ధురాలు ధర్మారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు అక్కడ ఉన్న మొబైల్ షాపులోని సీసీ ఫుటేజీ ఆధారంగా దొంగ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# గాజా శాంతి ప్రణాళికకు ఓకే

- ఆమోదించిన ఇజ్రాయిల్ కేబినేట్
- ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ప్రసంగానికి ట్రంప్‌కు ఆహ్వానం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** గాజా శాంతి ప్రణాళికను ఇజ్రాయిల్ కేబినెట్ శుక్రవారం తెల్లవారుజామున ఆమోదించింది. ఇది మధ్యప్రాచ్యాన్ని అస్థిరపరిచిన రెండేళ్ల వినాశకరమైన యుద్ధాన్ని ముగించే దిశగా కీలకమైన అడుగుగా భావించాలి. బందీలను విడుదల చేసే ఒప్పందం మేరకు క్యాబినెట్ ఆమోదించిందని ప్రధాని నెతన్యాహూ కార్యాలయం నుండి విడుదలైన సంక్షిప్త ప్రకటన తెలిపింది. అయితే ఈ ప్రణాళికలోని ఇతర అంశాలను ప్రస్తావించలేదు. కేబినెట్ ఓటింగ్‌కు కొన్ని గంటల ముందు కూడా ఇజ్రాయిల్ దాడులు కొనసాగాయి. గురువారం ఉత్తర గాజాలో పేలుళ్లు కనిపించాయి. గాజా నగరంలోని ఒక భవనంపై జరిగిన దాడిలో సుమారు ఇద్దరు మరణించగా, 40మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నారని పాలస్తీనా పౌర రక్షణ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో సుమారు 11 మంది పాలస్తీనియన్లు మరణించగా, 49మంది గాయపడి ఆస్పత్రులను చేరుకున్నారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత రెండేళ్లుగా ఇజ్రాయిల్ గాజాపై జరిపిన దాడిలో 67,000 మంది పాలస్తీనియన్లు మరణించారు. సుమారు 1,70,000 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మృతుల్లో అత్యధికశాతం మంది మహిళలు, చిన్నారులే పేర్కొంది. ఇకపోతే చరిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయవంతం కావడానికి కృషి చేసినందుకు గాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పై ఇజ్రాయెల్ ప్రశంసలు కురిపించింది. తమ పార్లమెంట్ కు వచ్చి ప్రసంగించాల్సిందిగా ఇజ్రాయెల్ పార్లమెంట్ స్పీకర్ అమిర్ ఒహన అమెరికా అధ్యక్షుడిని ఆహ్వానిస్తూ లేఖ రాశారు. అందులో ట్రంప్‌ను యూదులకు గొప్ప మిత్రుడిగా అభివర్ణించారు. ట్రంప్‌ను ఆహ్వానిస్తూ.. వైట్‌హౌస్‌కు రాసిన లేఖను అమిర్ ఒహన సోషల్ మీడియాలో పంచుకున్నారు. హమాస్ చెరలో బందీలుగా ఉన్న తమ పౌరులు విడుదలయ్యే విషయంలో ట్రంప్ చూపిన చొరవను అమిర్ ఒహన ప్రశంసించారు. తమ సైనికుల త్యాగం, ప్రధాని నెతన్యాహు సంకల్పం, ఆయనకు ట్రంప్ ఇచ్చిన మనోధైర్యం వల్లే ఈ విజయం సాధించామన్నారు. ట్రంప్ నాయకత్వంలో అమెరికా మిలిటరీ నైతిక విలువల్లోనూ సూపర్ పవర్‌గా నిలిచిందని కొనియాడారు. బలంతో శాంతిని సాధించొచ్చని అమెరికా అధ్యక్షుడు నిరూపించారన్నారు. 2008లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఇజ్రాయెల్‌లో పర్యటించిన అనంతరం.. అమెరికా అధ్యక్షుడి స్థానంలో ఉన్నవారు తమ దేశానికి వచ్చి, ప్రసంగించడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న బలమైన బంధాలకు ఈ ఆహ్వానం నిదర్శనమన్నారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య సుదీర్ఘ యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఇజ్రాయెల్-హమాస్ తాజాగా అంగీకరించాయి. బందీలు, ఖైదీల విడుదలకు సమ్మతించాయి. ఇజ్రాయెల్, హమాస్ ఒప్పందంపై తొలుత ట్రంప్ ప్రకటన చేశారు. యుద్ధం ముగింపు తొలి దశ ప్రణాళికకు ఆ రెండు వర్గాలు అంగీకరించాయని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ ఒప్పందం ప్రకారం- హమాస్ చెరలోని బందీలంతా అతి త్వరలో విడుదలవుతారు. గాజా నుంచి ఇజ్రాయెల్ క్రమంగా తన బలగాలను ఉపసంహరించుకుంటుంది. బలమైన, మన్నికైన, శాశ్వత శాంతికి ఈ చర్యలు తొలి అడుగులవుతాయని ట్రంప్ పేర్కొన్నారు. ఒప్పందం విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ధ్రువీకరించారు. గాజాలో యుద్ధం ముగింపునకు బాటలు పరిచే ఒప్పందానికి తాము సమ్మతి తెలిపామని హమాస్ సైతం స్పష్టం చేసింది.



# కొట్లాడడమే జాగృతి లక్ష్యం

## ఇచ్చిన హామీల కోసం ప్రభుత్వంతో పోరాటం

## జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 10:** జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుందని.. అదే విధంగా పిడికిలెత్తి పోరాటం చేయాల్సి ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పోరాటాలు జాగృతి రక్తంలోనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ పోరాటంలో అగ్రభాగాన నిలబడ్డామని అన్నారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో పలువురు తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి తమ సంస్థలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు రూ.2,500 నెలకు ఇస్తామని మోసం చేసిందని.. అందుకోసం కొట్లాడాలంటూ సంస్థలోని సభ్యులకు ఆమె పిలుపు నిచ్చారు. ప్రసవం కోసం ఆస్పత్రులకు వెళ్లిన మహిళలకు గతంలో కేసీఆర్ కిట్ వచ్చేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అది కూడా ఆగిపోయిందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. అడబిడ్డలకు కిట్ల సాధన కోసం ప్రభుత్వంపై కొట్లాడాలని సూచించారు. పేదింటి బిడ్డ పెళ్లికి ఇస్తానన్న తులం బంగారం కోసం కొట్లాడుదామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలంటూ గద్దెనెక్కి కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీ బిల్లు తెస్తామని.. తీసుకు రాలేనందుకు కు జాగృతి ఆధ్వర్యంలో కొట్లాడదామని పేర్కొన్నారు. జాగృతి అంటేనే పోరాటాల జెండా.. జాగృతి అంటేనే విప్లవాల జెండా అంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభివర్ణించారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు.

# బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్


## ప్రజాక్షేత్రంలో పరువు తీసుకుందన్న ఈటెల



**కరీంనగర్, అక్టోబర్ 10:** బీసీల పట్ల కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పరువు తీసుకుందన్నారు. కాంగ్రెస్ ఇంత మూర్ఖంగా వ్యవహరిస్తుందని ఎవరూ అనుకోలేదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి వంచించారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు సలహాలు ఇచ్చింది ఎవరో అర్థం కాలేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అంశం రాజ్యాంగానికి సంబంధించినదన్నారు. రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే.. ఢిల్లీలో ధర్నా ఎందుకు చేశారో తెలియదన్నారు. కాంగ్రెస్ నేతలు చెంపలేసుకుని.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిపించాలని పట్టుబడ్డారు. హామీ ఇచ్చే ముందు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందో తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లోపు పాత సర్పంచ్‌లకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఎంపీ డిమాండ్ చేశారు. 'హుజురాబాద్‌లో బీ ఫామ్స్ నేనే ఇస్తా.. ఇక్కడ నేను 25 ఏళ్లుగా లీడర్‌ను.. నేను కాకుండా బీ ఫామ్స్ ఇంకెవరు ఇస్తారు' అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశ్నించారు.

# బిసి రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బీజేపీ

## బిల్లుకు అడ్డుపడిందే బీజేపీ కూనంనేని



**హైదరాబాద్, అక్టోబర్ 10:** బీసీ రిజర్వేషన్ల అంశంలో అసల దోషి బిజెపి అని సిపిఐ ఆరోపించింది. ఈ బిల్లును తొక్కి పెట్టడంలో బిజెపి పాత్ర ఉందన్నారు. దీనిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు సంబరాలు చేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వారికి కనీసం బాధ కూడా లేదని విమర్శించారు. ఇది ప్రభుత్వంపై ద్వేషమా.. బీసీలపై ప్రేమ లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడారు. అసెంబ్లీలో మద్దతు తెలిపి ఇప్పుడు సన్నాయి నొక్కులు ఎందుకన్నారు. బీసీ బిల్లుకు మేం మద్దతిచ్చాం.. కేసులో కూడా ఇంప్లీడ్ అయ్యాం. మీరెందుకు కాలేదని కూనంనేని ప్రశ్నించారు. సుప్రీంలో 50శాతం దాటొద్దని తీర్పు ఉంది. 9వ షెడ్యూల్‌లో పెట్టడం ద్వారా తమిళనాడులో ప్రత్యేక పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ రిజర్వేషన్లు అమలుచేశారు. రాజ్యాంగాన్ని సవరించే అవకాశం కేంద్రానికి ఉన్నా చేయడం లేదు. దీనికి బాధ్యత మొత్తం భాజపా పైనే ఉందన్నారు. కానీ డొంకతిరుగుడు రాజకీయాలతో ప్రజలను పార్టీ నేతలు గందరగోళానికి గురిచేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో దోషి భాజపా.. వాళ్లకు మద్దతిస్తోంది భారత రాష్ట్ర సమితి. అన్ని పార్టీల నేతలను దిల్లీకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. అవసరమైతే.. అన్ని పార్టీలతో జంతర్ మంతర్ వద్ద ధర్నా ఏర్పాటు చేయాలన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రిజర్వేషన్ల విషయంలో దేశవ్యాప్తంగా ముందడుగు పడుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు. అలాగే బిజెపి నయవంతచక రాజకీయాలను ఎండగట్టాల్సి ఉందన్నారు.

# మరియా కొరీనాను వరించిన నోబెల్ శాంతి

- ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటంతో పురస్కారం
- అమెరికా అధ్క్షుడు ట్రంప్ శాంతి ఆశలు గల్లంతు



**స్వీడన్, అక్టోబర్ 10:**ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి 2025 మరియా కొరీనా మచాడోను వరించింది. ఈ విషయాన్ని నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. వెనెజువెలాకు చెందిన మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకు గానూ ఈ పురస్కారం లభించింది. అయితే, ఈ అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా.. అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మచాడోకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో మచాడో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో జీవించాల్సి వచ్చిందని పేర్కొంది. ఆమె వెనెజువెలా పార్లమెంట్ సభ్యురాలిగా, దేశ విపక్ష నేతగా పనిచేశారు. వెనెజువెలా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె.. శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యం కోసం కృషిచేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని నోబెల్ కమిటీ వెల్లడించింది. నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి 105 సార్లు ప్రకటించారు. ఇందులో 111 మంది వ్యక్తులు, 31 సంస్థలు ఇప్పటివరకు ఈ పురస్కారాన్ని అందుకున్నాయి. ఈ అవార్డు అందుకున్న అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్‌కు చెందిన హక్కుల కార్యకర్త మలాలా యూసఫ్‌జాయ్ నిలువగా.. జోసెఫ్ రాట్‌బ్లాట్ 86 ఏళ్ల వయసులో దీనిని అందుకున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వెనెజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోను వరించింది. ఆ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం చేసిన పోరాటానికి గాను ఆమెను ఈ బహుమతికి ఎంపిక చేశారు. నోబెల్ శాంతి బహుమతికి మరియా కొరినా ఎంపిక కావడంతో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ బహుమతిపై పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలని ట్రంప్ అధ్యక్ష పీఠంపై ఎక్కిన నాటి నుంచి తహతహలాడిపోతున్నారు. ఆ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పీవోకేతోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం దాడులు చేపట్టింది. కొన్ని గంటల తర్వాత ఈ దాడులు ఆగిపోయాయి. దీంతో ఈ దాడులు తన ఆదేశాలకు అనుగుణంగానే ఆగిపోయాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ వేదికల మీద నుంచి పలు సందర్భాల్లో ప్రపంచానికి చాటే ప్రయత్నాన్ని చేశారు. కానీ ట్రంప్ చేసిన ఈ తరహా వ్యాఖ్యలను భారత్ నిర్ద్వంద్వంగా తొసిపుచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా గాజా-హమాస్ యుద్ధవిరమణకు ఒత్తిడి తెచ్చారు. అయినా ఆశలు దక్కలేదు.

## సంపాదకీయం



# శాంతికాముకులు ట్రంప్‌లాగా ఉండరు!

ప్రపంచ ప్రజలు ఎవరు కూడా యుద్ధాలను కోరుకోవడం లేదు. ఘర్షణలను ఆహ్వానించడం లేదు. ప్రశాంతంగా బతకాలని కోరుకుంటున్నారు. ఇస్లామిక్ ఉగ్రవాదులు తప్ప మిగతా ప్రపంచమంతా ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో కేవలం ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసమే ట్రంప్ ప్రయత్నించడం వెర్రితనం తప్ప మరోటి కాదు. వాణిజ్య సుంకాలతో ప్రజలను అస్థిరంలోకి నెట్టిన ట్రంప్ ఎప్పటికీ శాంతి కాముకుడు కాదు. బలవంతంగా గాజా, హమాస్ మధ్య శాంతి కుదిరినా అది ట్రంప్ ఖాతాలో వేయలేం. తనను తాను శాంతిదూత అని చెప్పుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కేవలం నోబెల్ ప్రైజ్ కోసమే విన్యాసాలు చేస్తున్నారు. యుద్ధాలే కాదు..ఆర్థిక యుద్ధాలు కూడా యుద్ధం కిందకే వస్తాయని ట్రంప్ తెలుసుకోవాలి. భారత్, పాక్ యుద్ధం సహా ఏడు యుద్ధాలు ఆపానని, ఈ ఏడాది తనకు నోబెల్ బహుమతి రావలని, లేదంటే అమెరికాను అవమానించినట్లేనని బెదిరింపులకు దిగుతున్నారు. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే తనకు పీస్ ప్రైజ్ ఎందుకు దక్కదంటూ, తాను అన్ని విధాల అర్హుడినని ప్రకటిస్తూ వస్తున్నారు. ఈ ఏడాదికి నోబెల్ బహుమతుల ప్రకటన మొదలైన తర్వాత ట్రంప్ మరింత బలంగా డిమాండ్ వినిపించారు. గాజాలో శాంతికి అమెరికా ప్రతిపాదించిన 20 సూత్రాల ప్రణాళికను ఇజ్రాయెల్, హమాస్ అంగీకరించాయని, కాల్పుల విరమణకు సంతకాలు చేసిన తర్వాత నోబెల్ శాంతి బహుమతికి తన పేరు ముందు వరుసలో ఉంటుందని చెప్పారు. పాక్, ఇజ్రాయెల్ వంటి దేశాలు ట్రంప్‌ను శాంతి బహుమతికి నామినేట్ కూడా చేశాయి. అయితే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ బహుమతికి ట్రంప్ అసలు అర్హుడేనా అన్న చర్చ సర్వత్రా జరుగుతున్నది. ఎందుకంటే పాలస్తీనా దురాక్రమణకు ఇజ్రాయెల్‌ను ఎగదోస్తున్నదే అమెరికా కాబట్టి ప్రపంచ ప్రజలకు అనుమానాలు ఉన్నాయి.. ఇక రష్యాపై పోరుకు ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలు సరఫరా చేస్తున్నది కూడా అగ్రరాజ్యమే కావడం గమనార్హం. అదేవిధంగా అఫ్ఘనిస్థాన్‌లో తాము నిర్మించిన ఎయిర్ బేస్‌ను బలవంతంగానైనా ఆక్రమిస్తామని, కెనడా కూడా అమెరికా భూభాగమేనని, దానిని తమ దేశంలో మరో రాష్ట్రంగా గుర్తిస్తామని ట్రంప్ ఇప్పటికే ప్రకటనలు చేశారు. ఇవన్నీ ఒక ఎత్తయితే వాణిజ్య సుంకాలతో ప్రపంచానికి కంటిమీద కునుకు లేకుండా చేశారు. అలాగే వీసాల విషయంలోనూ, గ్రీన్ కార్డుల విషయంలోనూ నానా గడ్డీ కరుస్తున్నారు. అలాంట ప్పుడు ట్రంప్ శాంతిదూత ఎప్పటికీ కాలేదు. అయితే హమాస్, ఇజ్రాయిల్ ఒప్పందం వల్ల శాంతి నెలకొంటే ప్రపంచానికి అంతకన్నా కావాల్సింది ఏమీ లేదు. వేలాదిగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం.అందుకే శాంతి ప్రణాళిక అమలుకు హమాస్, ఇజ్రాయిల్ చేసుకున్న ఒప్పందాన్ని భారత్‌సహా పలు ప్రపంచ దేశాలు స్వాగతించాయి. ఇయు, బ్రిటన్, కెనడా, బ్రిటన్, న్యూజిలాండ్, ఇరాన్, ఇటలీ, లెబనాన్, రష్యా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్ సహా పలు దేశాలు ఈ ఒప్పందాన్ని స్వాగతిం చిన వాటిలో ఉన్నాయి. మారణకాండకు స్వస్తి చెప్పే చొరవను, కార్యాచరణను ఎల్లప్పుడూ స్వాగతిస్తామని ఇరాన్ పేర్కొంది. గాజాలో శాంతి స్థాపనకు ఇదొక విశిష్ట అవకాశమని ఇటలీ ప్రధాని మెలొని వ్యాఖ్యానిం చారు. శాశ్వత కాల్పుల విరమణ దిశగా ఈ తొలి ఒప్పందం ముందడుగు అని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ స్పందిస్తూ రాజకీయ పరిష్కారానికి ఈ శాంతి ప్రణాళిక మార్గం వేస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఒప్పందం కుదరడం ఆనందించదగ్గ విషయమే కానీ, ఈ ఒప్పందం అమలు ఎలా వుంటుందో చూడడమే చాలా కీలకమని రష్యా పేర్కొంది. ఈ ప్రయత్నాలకు కచ్చితంగా మద్దతిస్తామని క్రెమ్లిన్ తెలిపింది. తాజా పరిణామాలను సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ స్వాగతిస్తూ న్యాయమైన, సమగ్రమైన శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నాయి. ఇకపోతే ఇజ్రాయిల్, హమాస్ ఆమోదించిన శాంతి ప్రణాళిక తొలి దశలో భాగంగా హమాస్ 20 మంది బందీలను విడుదల చేస్తుంది. చనిపోయిన 27 మంది మృతదేహాలు కూడా అప్పగిస్తుంది. అటు ఇజ్రాయిల్ చెరలో ఉన్న రెండు వేల మంది పాలస్తీనా ఖైదీలు కూడా విడుదలవుతారు. ఇజ్రాయిల్ విడుదల చేయాల్సిన ఖైదీల జాబితాను ఇప్పటికే హమాస్ అందజేసింది. బలమైన, సుస్థిరమైన, దీర్ఘకాలిక శాంతి స్థాపన దిశలో తొలి చర్యగా ఇజ్రాయిల్ గాజా నుండి తన దళాలను ఉపసంహరించుకుంటుందన్నారు. మధ్యవర్తిత్వం నెరపిన ఖతార్, ఈజిప్ట్, టర్కీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్యం÷-ర కల్పించేందుకు కట్టుబడి వున్నామని హమాస్ పునరుద్ఘాటించింది. పాలస్తీనా వాసుల త్యాగాలు వృథా పోవని పేర్కొంది. మధ్యవర్తులకు, ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపింది. ఇది ఇజ్రాయిల్‌కు గొప్ప రోజని ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ వ్యాఖ్యానించారు. ఒప్పందం కుదరడంలో కీలక పాత్ర పోషించిన ట్రంప్‌నకు ధన్యవాదాలు తెలిపారు. గాజాలో శాంతి ఒప్పందం కుదిర్చేందుకు అమెరికా, ఖతార్, ఈజిప్ట్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వ ప్రయత్నాలను ఐక్యరాజ్య సమితి (యుఎన్‌ఒ) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కొనియాడారు. ఒప్పందాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ఐక్యరాజ్య సమితి మద్దతు ఇస్తుందని, మానవతా సాయాన్ని పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు. మొత్తంగా గాజాలో శాంతిని అందరూ కోరుకుంటున్నారు. గాజాను అడ్డం పెట్టుకుని ట్రంప్ మాత్రం నోబెల్ బహుమతి కోరుకుంటున్నారు.

# కఫ్ సిరప్ మరణాలపై జ్యుడీషియల్ కమిషన్

### విచారణ కోరుతూ వేసిన పిల్ కొట్టివేత

**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** దగ్గు సిరప్ మరణాలపై జ్యుడీషియల్ కమిషన్ లేదా నిపుణుల కమిటీతో స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. న్యాయవాది, పిటిషనర్ విశాల్ తివారీ తన కెరీర్‌లో ఎన్నిసార్లు పిల్‌లు దాఖలు చేశారని ప్రశ్నించింది. ప్రస్తుతం నిషేధించబడిన కోల్డ్రిఫ్ సిరప్ తయారీ సంస్థ ఉన్న మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు పరస్పరం నిందించుకుంటూ, విమర్శలకు దిగుతున్నాయని, వాటి దర్యాప్తులో ఎటువంటి గణనీయమైన చర్యలు తీసుకోకుండానే సమయం వృధా అవుతోందని తివారీ అన్నారు. తివారీ కేంద్రీకృత దర్యాప్తును కోరారు. ఎఫ్ఐఆర్‌లను సిబిఐకి బదిలీ చేయాలని న్యాయవాది పిటిషన్‌లో కోరారు. పరిశ్రమల్లో వినియోగించే విషపూరిత రసాయనమైన డైఇథిలిన్ ÷-లగైకాల్ కలిగిన కలుషితమైన దగ్గు సిరప్‌ల తయారీ, నియంత్రణ, పరీక్ష మరియు పంపిణీపై సమగ్ర విచారణ జరపాలని, ఔషధాల తయారీకి తగిన సూచనలు జారీ చేయాలని పిటిషన్ కోరింది. కోల్డ్రిఫ్ స్టాక్‌ను స్వాధీనం చేసుకోవాలని, వాటి పంపిణీ, విక్రయాలను నిలిపివేయాలని కోరింది. మధ్యప్రదేశ్‌లో కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌తో 22మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ సిరప్‌ను సూచించిన ప్రభుత్వ వైద్యుడిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిపై మరియు తమిళనాడుకి చెందిన సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారు.






# పాక్‌కు కొత్తగా ఆయుధ సరఫరా ఏదీ లేదు

### పాత ఒప్పందాల్లో ఏవైనా ఉంటే అందిస్తున్నాం

### అగ్రరాజ్యం అమెరికా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 10: పాక్‌కు కొత్తగా ఎలాంటి ఆయుధాలను సరఫరా చేయడం లేదని అమెరికా తెలిపింది. గతంలో చేసుకున్న ఒప్పందాల్లో మిగిలినవి ఏవైనా ఉంటే సరపరా చేస్తున్నామని పేర్కొంది. గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అధునాతన ఏఐఎం-120 క్షిపణుల విషయంలో పాకిస్థాన్‌కు ఆయుధశక్తిని కొత్త పెంచింది లేదని అమెరికా స్పష్టం చేసింది. అత్యాధునిక క్షిపణులను పాక్‌కు ఇచ్చేందుకు అగ్రదేశం ఆమోదం తెలిపిందంటూ మీడియాలో వెలువడిన కథనాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. వాటిపై భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టత ఇచ్చింది. అవన్నీ తప్పు అని తేల్చింది. గతంలో చేసుకొన్న ఒప్పందంలో ప్రస్తావించిన ఇప్పటికే ఉన్న సామర్థ్యాలకు అనుగుణంగానే డెలివరీలు ఉంటాయని.. తాజాగా ఇచ్చే ఆయుధాల్లో కొత్తగా సామర్థ్యం పెంచినవి లేవని స్పష్టం చేసింది. అమెరికా-పాకిస్థాన్ రోజురోజుకూ చేరువవుతోన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలోనే గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అధునాతన ఏఐఎం-120 క్షిపణుల ఆయుధశక్తిని పెంచి పాక్‌కు అందించేలా అమెరికా రక్షణశాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసినట్లు మీడియా కథనాలు వచ్చాయి. పాక్ వాయుసేనకు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానాలను అగ్రరాజ్యం ఆధునికీకరించే అవకాశం ఉందన్న ఊహాగానాలకు ఇది తావిచ్చింది. ఈ క్రమంలోనే అమెరికా నుంచి స్పందన వచ్చింది.

# దీపావళికి బాణాసంచా కాల్చనివ్వండి

### సుప్రీంను అభ్యర్థించిన రాష్ట్రాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** దిల్లీ ఎన్సీఆర్ పరిధిలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలోనే ఉన్నందున బాణసంచా విక్రయాలను నిషేధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం గత ఏప్రిల్ 3న తీర్పునిచ్చింది. ఈ విషయంపై పలు రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. దీపావళి కోసం పిల్లలు ఎదురుచూస్తారని.. పర్యావరణహితమైన బాణసంచాతో వారిని పండగ చేసుకోవడానికి అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరాయి. దీపావళి రోజున రాత్రి 8 నుంచి 10 వరకు రెండు గంటలపాటు పర్యావరణ హితమైన బాణసంచా కాల్చడానికి అనుమతివ్వాలని ఎన్సీఆర్ రాష్ట్రాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనాన్ని కోరారు. కొన్ని షరతుల కింద రాష్ట్రాల్లో బాణసంచా వాడకాన్ని అనుమతించవచ్చని, జాతీయ పర్యావరణ ఇంజినీరింగ్ పరిశోధన సంస్థ ఆమోదించిన పర్యావరణహిత బాణసంచా మాత్రమే తయారు చేసి, విక్రయించేలా సూచించాలని తుషార్ మెహతా పేర్కొన్నారు. అత్యధిక పేలుడు స్వభావమున్న టపాసులు తయారు చేయకుండా రాష్ట్రాలు, దిల్లీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటాయని ధర్మాసనానికి తెలియజేశారు. అదే విధంగా వ్యాపారులు అనుమతి పొందిన క్రాకర్లను మాత్రమే విక్రయించాలని.. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ మొదలైన ఏ ఇతర ఇ-కామర్స్ వెబ్‌సైట్లు కూడా బాణసంచాను ఆన్‌లైన్‌లో విక్రయించవద్దని సూచించారు. ఈ విషయంపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది.

# శబరిమల బంగారం మాయం ఘటన


### దృష్టి మరల్చేందుకు సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు.. కేంద్రమంత్రి సురేశ్ గోపి

**తిరువనంతపురం, అక్టోబర్ 10:** కేరళలోని శబరిమల ఆలయంలోని బంగారు విగ్రహాల ఘటన అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయని నటుడు, కేంద్ర మంత్రి సురేశ్ గోపి ఆరోపించారు. పాలక్కడ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సురేష్ గోపి ఆరోపణలు చేశారు. శబరిమల బంగారు సమస్య నుంచి దృష్టిని మరల్చేందుకు ఇద్దరు సినీ నటులను లక్ష్యంగా చేసుకున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఆ నటుల పేర్లను ఆయన ప్రస్తావించలేదు. శబరిమల బంగారు కవచాలకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ , ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లు ముమ్మర దర్యాప్తు చేస్తున్నాయన్నారు. కేంద్రమంత్రిగా దీనిపై తాను ఇంతకుమించి వ్యాఖ్యానించలేనన్నారు. ఇలాంటి ఘటనలు సాధారణమేనన్నారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే సంఘటనలు జరిగినప్పుడు.. ప్రముఖులే లక్ష్యంగా పోలీసులు చర్యలు తీసుకోవడం మామూలే అన్నారు. ఇలాంటివి మరిన్ని చూడాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి ఆ నటుల పేర్లు చెప్పనప్పటికీ.. భూటాన్ నుంచి లగ్జరీ కార్లను అక్రమంగా దిగుమతి చేసుకున్నారన్న కేసులో ఇటీవల పలువురి నటుల ఇళ్లల్లో కస్టమ్స్ అధికారులు దాడులు చేసిన సంగతి తెలిసిందే. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి ఆఫీసుతో పాటు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమారన్, అమిత్ చకల్‌కల్ ఇళ్ల పైనా ఈ దాడులు జరిగాయి. దీంతో వీరిని ఉద్దేశించే సురేష్ గోపి తాజా వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

# నోబెల్ శాంతి ఎంపికలో లోపాలు

### రాజకీయ వివక్ష చూపారని వైట్‌హౌజ్ విమర్శలు

**వాషింగ్టన్,అక్టోబర్ 10:** నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కల నెరవేరలేదు. ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారానికి వెనెజువెలా విపక్ష నేత మరియా కొరీనాను ఎంపిక చేసినట్లు శుక్రవారం అకాడమీ ప్రకటించింది. దీనిపై తాజాగా అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం స్పందించింది. ఈ పురస్కార విజేత ఎంపికలో రాజకీయ వివక్ష చూపించారని విమర్శించింది. తాజా పరిణామాలపై వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చుయెంగ్ మాట్లాడారు. 'నోబెల్ కమిటీ మరోసారి శాంతి స్థాపన కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యమిచ్చింది. ప్రపంచ శాంతి కోసం నిజమైన నిబద్ధత చూపించిన వారిని పక్కనబెట్టి రాజకీయ వివక్షను ప్రదర్శించింది. అయినప్పటికీ అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలను ఆపేందుకు తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటారు. శాంతి ఒప్పందాల తో ప్రాణాలు నిలబెడుతారు. ఆయన మానవతావాది. తన సంకల్ప శక్తితో పర్వతాలను కదిలించే ఆయనలాంటి వ్యక్తి మరొకరు ఉండరని చుయెంగ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అటు ట్రంప్‌నకు మద్దతిచ్చే 'మాగా వాయిస్' కూడా తన ఎక్స్ ఖాతాలో దీనిపై స్పందించింది. నోబెల్ శాంతి బహుమతి ఓ జోక్‌గా మారింది. తెలివి ఉన్నవారు ఎవరైనా ట్రంప్‌నకే నోబెల్ రావాల్సిందని అనుకుంటారని విమర్శలు గుప్పించింది. ఎన్నో యుద్ధాలను ఆపానని, ప్రపంచ శాంతిని కోరుకుంటున్న తనకు ఇచ్చి తీరాల్సిందేనంటూ బహిరంగ ప్రకటనలు ఇచ్చారు. తాను ఎన్ని మంచి పనులు చేసినా.. నోబెల్ మాత్రం ఇవ్వరంటూ ఓ సందర్భంలో అక్కసు కూడా వెళ్లగక్కారు. అయితే, ట్రంప్ మాటలను నోబెల్ అకాడమీ పరిగణనలోకి తీసుకోలేదు.



# 277 చలాన్లు

## రూ.80 వేల జరిమానాలు

**ఐదేళ్లకు పైగా పెండిరగు ● తనిఖీల్లో పట్టుబడిన ఘనుడు**

**సకాలంలో చెల్లించకుంటే కఠినచర్యలు ● ట్రాఫిక్ ఏసీపీ స్వామి**





**నేటి సాక్షి, కరీంనగర్ క్రైం:** ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 277 చలాన్లు, రూ. 79,845 జరిమానాను పెండిరగులో పెట్టాడు ఓ ద్విచక్ర వాహనచోదకుడు. ఇంత భారీమొత్తంలో చలాన్లు పడినప్పటికీ సదరు వాహనదారుడు ఐదేళ్లుగా యథేచ్ఛగా నగరంలో చక్కర్లు కొడుతున్నాడు. చలాన్లు పడితే ఏంటి.. నేను కడతానా? పట్టుబడతానా? అనుకున్నాడో ఏమో కానీ, చివరకు శుక్రవారం కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులకు చిక్కడంతో నోరెళ్లబెట్టాడు. నగరంలోని సిక్కువాడి ప్రాంతంలో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ పీ. రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం తనిఖీలు చేపట్టారు. ఇదే సమయంలో అటుగా వెళ్తున్న హీరో యూనికార్న్ ద్విచక్ర వాహనం (టీఎస్ 02 ఈఎక్స్ 1395) ఆపి తనిఖీ చేయగా, కరీంనగర్ నగరం పరిధిలో భారీ సంఖ్యలో ట్రాఫిక్ ఉల్లంఘనలు చేసినట్లు ధృవీకరించారు. కరీంనగర్‌లోని గోదాంగడ్డకు చెందిన ఆర్ఎంపీ అబ్దుల్ ఖయ్యూమ్ (37) కు చెందిన ఈ వాహనంపై జూన్ 8, 2019 నుంచి డిసెంబర్ 25, 2024 వరకు ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి 277 చలాన్లు నమోద్కెనట్లు గుర్తించారు. ఇందుకుగాను రూ. 79,845/- జరిమానా బకాయి ఉన్నట్లు, అయినప్పటికీ సదరు వ్యక్తి నిర్భయంగా వాహనంపై తిరుగుతుండడం పోలీసులను విస్మయానికి గురిచేసింది. ఈ మేరకు వాహనాన్ని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

### కఠినచర్యలు తప్పవు : ట్రాఫిక్ ఏసీపీ

వాహనదారులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడి జరిమానాలు చెల్లించకపోతే కఠినచర్యలు తప్పవు. తాత్కాలికంగా తప్పించుకున్నా ఎప్పటికైనా చట్టం ముందు తలవంచాల్సిందేనని వాహనదారులు మరువవద్దు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వాహనదారులు మూల్యం చెల్లించక తప్పదు. అన్నిరకాల వాహనదారులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన జరిమానాలను తక్షణమే చెల్లించాలి.




## పోలీసు సిబ్బందికి రెయిన్‌కోర్టుల పంపిణీ

**నేటి సాక్షి, కరీంనగర్ క్రైం:** వర్షాకాలం, చలికాలం నేపథ్యంలో విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బంది, హెూంగార్డులకు కరీంనగర్ సీపీ గౌస్ ఆలం శుక్రవారం రెయిన్‌కోట్లు, స్వెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి ఇబ్బందులు కలుగకూడదనే ఉద్దేశంతో కమిషనరేట్ పరిధిలోని 300 మందికి వీటిని పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) భీంరావు, ఆర్ఐలు రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 13న హోమియోపతి వైద్య శిబిరం

**నేటి సాక్షి, మంచిర్యాల:** జాతీయ ఆయుష్ పథకంలో భాగంగా ఈనెల 13న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న ఉచిత హోమియోపతి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఆయుష్ శాఖ, వైద్య శిబిరం ఇంచార్జ్ డాక్టర్ సిహెచ్. స్పందన శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆయుష్ పథకం కింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం, ఆరోగ్య అవగాహన సదస్సు లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 13 నుంచి ప్రజావాణి కొనసాగింపు

**నేటి సాక్షి, మంచిర్యాల:** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈనెల 13వ తేదీ నుంచి యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నేటి సాక్షి, తాండూర్:** తాండూర్ మండలంలోని రేచిని సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తాండూర్ విద్యుత్ శాఖ ఏఈ జాన్ ఒక ప్రకటనలో తెలిపారు. రేచిని సబ్ స్టేషన్ పరిధిలోని రేచిని, అన్నారం, భారేపల్లి, గంపలపల్లి, అచలాపూర్, కొమ్ముగూడెం, గోపాల్ నగర్, గోపాల్ రావుపేట గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## సోమవారం నుంచి ప్రజావాణి

**నేటి సాక్షి, ఆదిలాబాద్:** జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం (కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్)లో యథావిధిగా నిర్వహించబడు తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజల వినతులను స్వీకరించేందుకు ప్రజా వాణిని మళ్లీ యథావిధిగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ విషయాన్ని అర్జీదారులు, ప్రజలు గమనించాలని కోరారు.

# ఆర్టీఐ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి

**నేటి సాక్షి, ఆదిలాబాద్:** ఆర్టీఐ చట్టంపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పెన్ గంగా భవన్‌లో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ చట్టం పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆర్టీఐ చట్టం సమర్ధవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం, ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఒక మైలురాయి చట్టం గా ఉందన్నారు. ప్రభుత్వం నుంచి సమాచారం పొందే హక్కు గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 5 నుంచి 12 వరకు ఆర్టీఐ వారోత్సవాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఉంటారన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి కిందిస్థాయి సిబ్బందికి చట్టంపై అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీఐ చట్టం పారదర్శకంగా అమలు చేయాలి




### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ఉద్యమ కెరటం, కామారెడ్డి జిల్లా ప్రతినిధి: సమాచార హక్కు చట్టం పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఆర్టీఐ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు, డివిజన్ ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల ఆర్టీఐ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీఐ ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలు, చట్టం అమలు తీరుపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ఈ చట్టం తీసుకువచ్చారని తెలిపారు. ఆర్టీఐ చట్టం లక్ష్యాన్ని నెరవేర్చేలా అన్ని కార్యాలయాల పీఐఓలు ప్రజలు అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా ఆర్టీఐ చట్టం అమలు మార్గదర్శకాల ప్రకారం అమలు చేస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) విక్టర్, జిల్లా లోకల్ బాడీ చందర్ నాయక్, డీఆర్ఓ మధుమోహన్, ఎల్లారెడ్డి, ఆర్డీఓ పార్థసింహారెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏఓ, సెక్షన్ ఆఫీసర్లు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పీఐఓలు తదితరులు పాల్గొన్నారు.





## 13న హోమియోపతి వైద్య శిబిరం

**నేటి సాక్షి, మంచిర్యాల:** జాతీయ ఆయుష్ పథకంలో భాగంగా ఈనెల 13న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న ఉచిత హోమియోపతి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఆయుష్ శాఖ, వైద్య శిబిరం ఇంచార్జ్ డాక్టర్ సిహెచ్. స్పందన శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆయుష్ పథకం కింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం, ఆరోగ్య అవగాహన సదస్సు లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 13 నుంచి ప్రజావాణి కొనసాగింపు

**నేటి సాక్షి, మంచిర్యాల:** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈనెల 13వ తేదీ నుంచి యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నేటి సాక్షి, తాండూర్:** తాండూర్ మండలంలోని రేచిని సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తాండూర్ విద్యుత్ శాఖ ఏఈ జాన్ ఒక ప్రకటనలో తెలిపారు. రేచిని సబ్ స్టేషన్ పరిధిలోని రేచిని, అన్నారం, భారేపల్లి, గంపలపల్లి, అచలాపూర్, కొమ్ముగూడెం, గోపాల్ నగర్, గోపాల్ రావుపేట గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## సోమవారం నుంచి ప్రజావాణి

**నేటి సాక్షి, ఆదిలాబాద్:** జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం (కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్)లో యథావిధిగా నిర్వహించబడు తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజల వినతులను స్వీకరించేందుకు ప్రజా వాణిని మళ్లీ యథావిధిగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ విషయాన్ని అర్జీదారులు, ప్రజలు గమనించాలని కోరారు.

## రిజర్వేషన్ల పేరిట డ్రామా ఆడుతున్న కాంగ్రెస్

**నేటి సాక్షి, నేరడిగొండ:** కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన లేకపోవడంతోనే రిజర్వేషన్ల పేరిట డ్రామాలు అడుతోందని బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్ అన్నారు. శుక్రవారం విలేకరులతో రిజర్వేషన్ల స్టేపై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రిజర్వేషన్ల పేరిట బడుగు, బలహీన వర్గాలను మోసం చేస్తోందన్నారు. 22 నెలల కిందటే బీసీ రిజర్వేషన్ గురించి ప్రస్తావించిన రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాకుండా గల్లీలో ఎందుకు కొట్లాడుతున్నారని ప్రశ్నించారు. బీసీలకు నిజంగా రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి ఈ ప్రభుత్వనికి ఉంటే గత 22 నెలల కాలం నుంచి ఢిల్లీలో ఎందుకు కొట్లాడలేదన్నారు. బీసీ బిల్లుకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపినా బిల్లుకు చట్టబద్దత సాధించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలను మోసం చేయడం మానేసి ఆరు గ్యారంటీలు అమలు చేస్తూ, బీసీలకు 42శాతంరిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పని ఖతమైందని ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు.

## విదేశీ ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

**నేటి సాక్షి, మంచిర్యాల:** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఆధ్వర్యంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖకు చెందిన నమోదిత నియామక సంస్థ, రాష్ట్రానికి చెందిన అర్హత, నైపుణ్యం గల కార్మికులకు విదేశీ ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. టామ్ కామ్ గ్రీస్ లో హాస్పిటాలిటీ, నిర్వహణ, సేవా రంగాల్లో వివిధ పాత్రల్లో వెయ్యి విదేశీ ఉద్యోగ అవకాశాలను పొందిందని తెలిపారు. హెూటల్ మేనేజ్మెంట్లో డిప్లమా,డిగ్రీ అర్హత కలిగిన వారు, ప్రభుత్వ అనుమతితో నైపుణ్య ధ్రువీకరణ పొందిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఉచిత వసతి, భోజనం, బీమా అందించడం జరుగుతుందని వివరించారు. చివరి నెల జీతంతో విమానం టికెట్ ఖర్చులు తిరిగి చెల్లించబడతాయని, 8 గంటల పని, 45 నిమిషాల విరామం, అదనపు పని గంటలకు అదనపు వేతనం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆంగ్ల భాషలో నైపుణ్యం కలిగి ఉండాలని, వీసా, ఖర్చులు అభ్యర్థి వహించాలన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు రెజ్యూమ్‌ను tomcom.resume@gmail.comకు ఈ-మెయిల్ చేయాలలన్నారు. ఇతర వివరాల కోసం సెల్: 9440052081, 9440051452 నంబర్లు, వెబ్ సైట్ www.tomcom.telangana.gov.inలో సంప్రదిం చవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వెండితో పట్టుపీతాంబరం చీర

## సిరిసిల్ల చేనేత కార్మికుడి ఘనత

**నేటి సాక్షి, సిరిసిల్ల:** సిరిసిల్ల చేనేత కళాకారుడు తనకున్న కళా నైపుణ్యంతో శతాబ్ద కాలం నాటి పట్టుపీతాంబరం చీరను నేసి ఔరా అనిపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ చేనేత మగ్గంపై పురాతన కాలం నాటి పట్టు పీతాంబరం చీరను ఆర్డరుపై నేశారు. ఈ చీరలో వెండి దారాలను ఉపయోగించారు. మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన స్వప్న పట్టు పీతాంబరం చీర నేసి ఇవ్వాలని కోరగా సిరిసిల్లకు చెందిన ప్రముఖ చేనేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ దీన్ని నేసి పునర్ సృష్టించాడు. 60 రోజుల పాటు శ్రమించి ఈ చీరను నేశాడు. ఈ అరుదైన చీర 660 గ్రాములు బరువుందని, ఇందులో 362 గ్రాముల వెండిని ఉపయోగించి నేశానని హరిప్రసాద్ 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు. సాధారణంగా చీర రెండు పక్కల అంచులు రన్నింగ్ లో వస్తుంది కానీ ఈ చీరలో బార్డర్ బుటా, మీనా వర్క్ అన్నీ కూడా చేతితో పెట్టి నేయడం విశేషం. శుక్రవారం ఈ చీరను హరిప్రసాద్ స్వప్నకు అందజేశారు.





## రాజన్న ఆలయ అన్నదాన ట్రస్టుకు భూరీ విరాళం

### రూ.3 లక్షలు అందజేసిన సిరిసిల్ల కుటుంబం

### లక్ష రూపాయలు అందజేసిన హైదరాబాద్‌భక్తులు

**నేటి సాక్షి, వేములవాడ:** వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అన్నదానం ట్రస్టుకు శుక్రవారం దాతలు భారీ విరాళం అందజేశారు. సిరిసిల్లకు చెందిన జోగిని పెల్లి స్రవంతి %-% వెంకట కిరణ్ కుటుంబ సభ్యులు రూ.3 లక్షలు విరాళంగా ఆలయ ఈవో ఎల్. రమాదేవికి అందజేశారు. అలాగే, హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన నీలగిరి శంకరరావు కుటుంబ సభ్యులు రూ.1,11,111 విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈ రఘునందన్, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం భక్తులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఈ విరాళాన్ని గారికి చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ బ్రహ్మన్న శ్రీనివాస్, అకౌంటు అడ్వైజర్ ఆగమరావు, ఆలయ ఉద్యోగులు ఉన్నారు.







కరీంనగర్‌మండలం బద్దిపల్లిలో హైమాస్ట్ లైట్లను శుక్రవారం సాయంత్రం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నగర శివారు ప్రాంతాల్లో సుందరీకరణ పనులు చేపట్టామని చెప్పారు.

- నేటి సాక్షి, కరీంనగర్

## సమాచార హక్కు చట్టాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

**నేటి సాక్షి, మంచిర్యాల:** సమాచార హక్కు చట్టంలో అందిన దరఖాస్తులకు సంబంధించిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం అర్జిదారులకు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య అన్నారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారులతో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకమని, సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అందించాలని సూచించారు. ఈ చట్టం అమలు ద్వారా పని సామర్థ్యం పెరుగుతుందని, దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా అందించాలని పేర్కొన్నారు. అధికారులు సమాచార చట్టాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రజా సంఘాల సభ్యులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అర్జీదారులు కోరిన సమాచారాన్ని అందించడం ద్వారా ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి అంశంపై అవగాహన కలిగిన పౌరులు సమాజాభివృద్ధికి పునాది లాంటి వారని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రతి భారత పౌరులకు వర్తిస్తుందని, ఈ చట్టాన్ని వినియోగించుకుని సమాచారం తెలుసుకోవడం ద్వారా మాట్లాడడం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందడం జరుగుతుందని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతిఒక్కరు గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు

## కుమారుడి చితికి తలకొరివి పెట్టిన తల్లి

**నేటి సాక్షి, తాండూర్:** తాండూర్ మండలం మాదారం టౌన్ షిప్ కు చెందిన సలాకుల రాజమ్మ భర్త సింగరేణిలో పనిచేస్తూ చాలా ఏళ్ల క్రితమే చనిపోయాడు.. భర్త మృతి అనంతరం రాజమ్మ సింగరేణిలో పనిచేస్తూ ఇద్దరు కుమారులను పెంచి పెద్ద చేసి పెళ్ళిళ్ళు చేసింది. దాదాపు ఏడాది క్రితం రాజమ్మ పెద్ద కుమారుడు సలాకుల రమేష్ మృతిచెందాడు. పెద్ద కుమారుడి మరణాన్ని మరిచిపోకముందే చిన్న కుమారుడు సలాకుల నరేష్ గురువారం సాయంత్రం ఫిట్స్ వచ్చి మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది. చిన్న కుమారుడు నరేష్ కు ఒక కూతురు ఉంది. రాజమ్మ దుఃఖాన్ని, బాధను దిగమింగుకుని శుక్రవారం మధ్యాహ్నం చిన్న కుమారుడి దహన సంస్కారాలు నిర్వహించి కుమారుడి చితికి కొరివి పెట్టింది. ఆ తల్లి బాధను చూసి బంధువులు, గ్రామ-స్థుల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.



# డబుల్ సెంచరీ ముంగిట యశస్వి జైస్వాల్

అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి భారత్ స్కోర్‌తో 318-2 పటిష్ఠంగా ఉంది. క్రీజులో యశస్వీ జైస్వాల్ (173), శుభ్‌మన్ గిల్ (20) ఉన్నారు. రెండో రోజు కూడా ఇదే జోరు కొనసాగితే భారత్‌కు భారీ ఖాయం. వెస్టిండీస్ బౌలర్లలో వారికన్ రెండు వికెట్లు పడగొట్టాడు. టాస్ నెగ్గిన టీమ్‌ఇండియా బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు జైస్వాల్- కేఎల్ రాహుల్ శుభారంభం ఇచ్చారు. 58 పరుగుల వద్ద భారత్ తొలి వికెట్ కోల్పోయింది. రాహుల్ (38 పరుగులు)ను వారికన్ ఔట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన సాయి సుదర్శన్‌తో జైస్వాల్ జతకట్టాడు. ఈ ఇద్దరూ అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పారు. విండీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ జట్టు స్కోర్ బోర్డును ముందుకు నడిపించారు. ఈ క్రమంలోనే జైస్వాల్ 145 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. అతడికిది టెస్టుల్లో 7వ శతకం. మరోవైపు సుదర్శన్ కూడా చక్కటి ఆటతో అలరించాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసి శతకం దిశగా సాగాడు. కానీ 87 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద సుదర్శన్‌ను వారికన్ ఎల్‌బీడబ్ల్యూగా పెవిలియన్‌కు పంపాడు. దీంతో 2 వికెట్?కు 193 పరుగులు భారీ భాగస్వామ్యానికి తెర పడింది. టాస్ గెలిచిన గిల్.. ఏమాత్రం రెండో ఆలోచన లేకుండా బ్యాటింగ్ తీసుకున్నాడు. ఓపెనర్లు జైస్వాల్, కేఎల్ రాహుల్ (38) శుభారంభాన్నిచ్చారు. ముఖ్యంగా రాహుల్ కాస్త దూకుడుగా ఆడగా, జైస్వాల్ ఆరంభంలో కాస్త నెమ్మదిగా ఆడాడు. ఇక జోరు కొనసాగించిన రాహుల్.. వర్రీకన్ బౌలింగ్ లో స్టంపౌట్ అయ్యాడు. దీంతో 58 పరుగుల వద్ద తొలి వికెట్ ను కోల్పోయింది. ఈ దశలో వన్ డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ (165 బంతుల్లో 87, 12 ఫోర్లు)తో కలిసి జైస్వాల్ మరో వికెట్ పడకుండా లంచ్ విరామానికి వెళ్లారు. ఆ తర్వాత వీరిద్దరూ పర్యాటక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. లంచ్ విరామం తర్వాత ఫిఫ్టీ పూర్తి చేసుకున్న జైస్వాల్.. సెంచరీ వైపు దూసుకెళ్లాడు. మరో ఎండ్ లో సాయి సుదర్శన కూడా ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేశాడు. వీరిద్దరూ చకచకా పరుగులు చేయడంతో స్కోరు బోర్డు కాస్త వేగంగానే సాగింది. ఈక్రమంలో కెరీర్ లో ఏడో సెంచరీని జైస్వాల్ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్ లో సెంచరీ వైపు దూసుకెళుతున్న సుదర్శన్ ను చక్కని బంతితో వర్రీకన్ ఎల్బీగా ఔట్ చేశాడు. దీంతో రెండో వికెట్ కు నమోదైన193 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఇక జైస్వాల్ మాత్రం జోరు కొనసాగిస్తూ 150 పరుగుల మార్కును కూడా చేరుకున్నాడు. మరో



ఎండ్ లో గిల్ కూడా సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. వీరిద్దరూ అబేధ్యమైన మూడో వికెట్ కు 67 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇక పస లేని బౌలింగ్ తో వెస్టిండీస్ ఏమాత్రం ప్రమాదకరంగా కనిపించలేదు. కేవలం వర్రీకన్ మాత్రమే పిచ్ కు తగినట్లుగా బౌలింగ్ చేయగా, మిగతా వారు ఘోరంగా విఫలం అయ్యారని చెప్పుకోవచ్చు. సాయి సుదర్శన్ తన తొలి టెస్టు సెంచరీకి

**తొలి టెస్ట్ సెంచరీ మిస్ చేసుకున్న సాయి సుదర్శన్**

**అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా వెస్టిండీస్‌తో రెండో టెస్టు**

**318-2స్కోర్‌తో పటిష్ఠంగా టీమిండియా**

కేవలం 13 పరుగుల దూరంలో ఆగిపోయాడు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ వారికన్ వేసిన బంతిని అర్థం చేసుకోలేక అతను ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. 87 పరుగుల వద్ద అవుట్ కావడంతో సుదర్శన్ చాలా నిరాశ చెందాడు. అయితే, ఇక్కడ ఒక ఆసక్తికరమైన ట్విస్ట్ ఉంది.. సుదర్శన్‌ను అవుట్ చేసింది, అంతకుముందు అతనికి లైఫ్ ఇచ్చిన ప్లేయరే. సాయి సుదర్శన్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి అద్భుతమైన పార్టనర్ షిప్ నెలకొల్పాడు. ఈ ఇద్దరు యంగ్ బ్యాటర్లు కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 193 పరుగులు జోడించారు. సుదర్శన్ తన బ్యాటింగ్‌తో ఆకట్టుకొని, తన టెస్ట్ కెరీర్‌లో రెండవ హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అతను కేవలం 87 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ మార్క్‌ను చేరుకున్నాడు. ఈ భాగస్వామ్యం కారణంగా టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో పటిష్టమైన స్థితికి చేరుకుంది. సాయి సుదర్శన్ ఈ ఇన్నింగ్స్‌లో సెంచరీ చేయలేకపోయినా, అతని బ్యాటింగ్‌లో మెరుగైన టెక్నిక్ స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా, అతను హాఫ్ సెంచరీ మార్క్ చేరుకునే వరకు ఒక్క తప్పు షాట్ కూడా ఆడకుండా జాగ్రత్త పడ్డాడు. అహ్మదాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో విఫలమైన తర్వాత, సుదర్శన్ ఢిల్లీ టెస్టుకు ముందు తన బ్యాటింగ్ టెక్నిక్‌పై గట్టిగా పనిచేశాడు. అతని సీనియర్ కో ప్లేయర్ శుభ్‌మన్ గిల్ సుదర్శన్‌కు స్పెషల్ గా ట్రైనింగ్ ఇచ్చి, అతని టెక్నిక్‌ను మెరుగుపరచడంలో సహాయపడ్డాడు. గిల్ ఇచ్చిన ఈ విలువైన సలహా సుదర్శన్‌కు బాగా ఉపయోగపడింది. అందుకే ఈ మ్యాచ్‌లో అతను ఇంత అద్భుతమైన ఇన్నింగ్స్‌ను ఆడగలిగాడు.




## ఐపీఎల్ వేలానికి నవంబరు 15వరకు గడువు



క్రికెట్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 ఏడాదికి గాను వేలం డిసెంబర్‌లో జరగనుంది. డిసెంబరు 13 లేదా 15 తేదీల్లో మినీ వేలం జరగనున్నట్లు బీసీసీఐ వర్గాల నుంచి సమాచారం లీక్ అయ్యింది. అయితే ఫ్రాంచైజీ ఓనర్లతో బీసీసీఐ చర్చించిన తర్వాత ఓ తేదీని ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఐపీఎల్ పాలకమండలి మాత్రం ఐపీఎల్ వేలానికి ఇంకా ముహూర్తం ఖరారు చేయలేదు. అయితే గత రెండు సీజన్లలో జరిగినట్లుగా వేలాన్ని విదేశాల్లో నిర్వహించే అవకాశం ఈసారి లేనట్టుగా తెలుస్తోంది. 2023లో దుబాయ్, 2024లో సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఈ ఐపీఎల్ వేలాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే 2026 ఏడాదికి గానూ, 2025లో మినీ వేలాన్ని స్వదేశంలోనే నిర్వహించాలని సమాలోచనలు చేస్తుంది భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ). ఈ క్రమంలో ఐపీఎల్ ఫ్రాంఛైజీలు తమకు కావాల్సిన ఆటగాళ్లను నవంబరు 15లోపు రిటైన్ చేసుకునేందుకు వెసులుబాటు కల్పించినట్లు సమాచారం. ఆ తేదీ నాటికి ప్రస్తుతం తమ దగ్గర ఉన్న ఆటగాళ్ల వివరాలు, రిటైన్ ఆటగాళ్లు, వదిలేస్తున్న క్రికెటర్ల వివరాలను ఆ డెడ్‌లైన్ లోపల టీమ్ మేనేజ్‌మెంట్ బీసీసీఐకి సమర్పించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ మినహా మిగిలిన జట్లలో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. మినీ వేలంలోకి కొందరు ఆటగాళ్లు రానున్నారని విశ్వసనీయ సమాచారం. వారిలో దీపక్ హుడా, విజయ్ శంకర్, రాహుల్ త్రిపాఠి, శామ్ కరన్, సీఎస్కే ఆటగాడు డేవాన్ కాన్వే వంటి వారు ఉన్నారట. సీఎస్కే ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఆ జట్టు పర్స్ వాల్యూలో రూ. 9.75 కోట్లు జమ చేస్తారు. ఈ డబ్బుతో కొత్త వారిని కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఉంది. రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి కెప్టెన్ సంజూ శాంసన్ తప్పుకుంటున్నారని సమాచారం. అలానే స్పిన్నర్లు వానిందు హసరంగా, మహీష్ తీక్షణ కూడా వేలంలోకి రానున్నారు. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి టి నటరాజన్, మిచెల్ స్టార్క్, ఆకాశ్ దీప్, మయాంక్ యాదవ్, డేవిడ్ మిల్లర్ వంటి వాళ్లని కూడా జట్టు వదులుకోనుంది. కానీ, వీటిపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు.

## కోహ్లి, గంగూలీ రికార్డులు బ్రేక్ చేసిన యశస్వి జైస్వాల్

భారత యువ క్రికెట్ సెన్సేషన్ యశస్వి జైస్వాల్ మరోసారి అద్భుతం చేశాడు. ఢిల్లీలో వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జైస్వాల్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. ఈ సెంచరీతో అతను ఒకే దెబ్బకు రెండు అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ముఖ్యంగా, అత్యంత వేగంగా 3000 అంతర్జాతీయ పరుగులు పూర్తి చేసిన భారత క్రికెటర్ల జాబితాలో విరాట్ కోహ్లి, సౌరవ్ గంగూలీ వంటి దిగ్గజాలను వెనక్కి నెట్టి చరిత్ర సృష్టించాడు.వెస్టిండీస్‌తో ఢిల్లీలో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ శుభారంభం అందించారు. రాహుల్ (38) స్టంప్ అవుట్ అయినప్పటికీ, జైస్వాల్ ఆ తర్వాత వచ్చిన యువ బ్యాటర్ సాయి సుదర్శన్‌తో కలిసి అద్భుతంగా ఆడాడు. వీరిద్దరూ కలిసి 55 ఓవర్ల ఆట ముగిసే సమయానికి 150 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఇన్నింగ్స్‌లోని 51వ ఓవర్ తొలి బంతికి రెండు పరుగులు తీసి జైస్వాల్ తన 7వ టెస్ట్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. సెంచరీ తర్వాత అతను తన చేతులతో హృదయాన్ని చూపిస్తూ సెలబ్రేట్ చేసుకోవడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఇన్నింగ్స్‌లోనే యశస్వి జైస్వాల్ అంతర్జాతీయ క్రికెట్‌లో 3000 పరుగుల మైలురాయిని కూడా చేరుకున్నాడు. కేవలం 71 ఇన్నింగ్స్‌లలో ఈ మార్క్‌ను చేరుకోవడం ద్వారా అతను అరుదైన రికార్డు సృష్టించాడు. అత్యంత వేగంగా 3000 అంతర్జాతీయ పరుగులు పూర్తి చేసిన భారతీయ బ్యాటర్లలో జైస్వాల్ ఇప్పుడు సునీల్ గవాస్కర్ (69 ఇన్నింగ్స్‌లు) తర్వాత రెండవ స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో అతను సౌరవ్ గంగూలీ (74 ఇన్నింగ్స్‌లు), విరాట్ కోహ్లీ (80 ఇన్నింగ్స్‌లు) వంటి దిగ్గజాల రికార్డులను ఒకే దెబ్బకు బద్దలు కొట్టాడు. జైస్వాల్‌కి ఇది 48వ టెస్ట్ ఇన్నింగ్స్ కాగా, ఓవరాల్‌గా 7వ టెస్ట్ సెంచరీ. అతని అంతర్జాతీయ కెరీర్‌లో వన్డేల్లో 15 పరుగులు, 22 టీ20 ఇన్నింగ్స్‌లలో 723 పరుగులు, ఒక టీ20 సెంచరీ ఉన్నాయి.యశస్వి జైస్వాల్‌కు ఈ సంవత్సరం (2025) టెస్ట్ క్రికెట్‌లో చాలా అద్భుతంగా సాగుతోంది. ఇది ఈ ఏడాదిలో అతను సాధించిన మూడవ టెస్ట్ సెంచరీ. గతంలో అతను ఈ ఏడాది జూన్-జూలైలో ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో రెండు సెంచరీలు నమోదు చేశాడు. అలాగే, భారత్‌లో ఆడిన టెస్టుల్లో కూడా ఇది అతని మూడవ సెంచరీ. 2024 ఫిబ్రవరిలో ఇంగ్లాండ్‌పై ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో 209 పరుగులు, సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో 214 పరుగులు చేసి రెండు డబుల్ సెంచరీలు కూడా నమోదు చేశాడు. జైస్వాల్ అసాధారణమైన ఫామ్ భారత క్రికెట్‌కు శుభసూచకంగా మారింది.




## రోడ్డు ప్రమాదంతో నా జీవితం పూర్తిగా మారింది

**ఆ రోజులను తలుచుకోవడమే కష్టంగా ఉంది**

**ఆ బాధను భరించలేక చచ్చిపోవాలనుకున్నా**

**పలుమార్లు ఆత్మహత్యాయత్నం చేశా..**

**సౌతాఫ్రికా మహిళా ఓపెనర్ టాజ్మిన్ బ్రిట్స్ భావోద్వేగం**

జీవితంలో ఎదురైన అనూహ్య ఘటనతో చచ్చిపోవాలనుకున్నానని, పలుమార్లు ఆత్మహత్యాయత్నం కూడా చేశానని సౌతాఫ్రికా మహిళా ఓపెనర్ టాజ్మిన్ బ్రిట్స్ తెలిపింది. 2011లో జరిగిన కారు ప్రమాదంతో తన జీవితం ఒక్కసారిగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. భారత్ వేదికగా జరుగుతున్న వన్డే ప్రపంచకప్ 2025లో టాజ్మిన్ బ్రిట్స్ అసాధారణ ప్రదర్శన కనబరుస్తోంది.భారత్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో టాజ్మిన్ బ్రిట్స్(0) విఫలమైనా.. న్యూజిలాండ్‌పై భారీ శతకం సాధించింది. గత 6 వన్డేల్లో 4 సెంచరీలతో సూపర్ ఫామ్‌లో ఉంది. మహిళల వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా ఏడు సెంచరీలు చేసిన బ్యాటర్‌గా మెగ్ లానింగ్‌తో సహా పలు రికార్డులను బద్దలుకొట్టింది. అయితే టాజ్మిన్ బ్రిట్స్ క్రికెట్ జర్నీ విభిన్నమైనది.వాస్తవానికి ఆమె అథ్లెటిక్స్ కెరీర్‌ను ఎంచుకుంది. జావెలిన్ త్రోయర్‌గా 2012 లండన్ ఒలింపిక్స్‌కు సిద్ధమైంది. 16 ఏళ్ల వయసులోనే ప్రపంచ అథ్లెటిక్స్ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో బంగారు పతకం సాధించింది. 2010 అథ్లెటిక్స్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలిచి ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. కానీ లండన్ ఒలింపిక్స్‌కు కొన్ని నెలల ముందు బ్రిట్స్ ఘోర కారు




ప్రమాదానికి గురైంది.ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. హిప్,పెల్విస్ ఎముకలు విరిగిపోయాయి. దాంతో ఆమె రెండు నెలల పాటు ఆసుపత్రిలోనే గడపాల్సి వచ్చింది. ఈ ప్రమాదం కారణంగా తన ఒలింపిక్ కల చెదిరింది. రోడ్డు ప్రమాదంలో అచేన స్థితిలో ఉన్న ఆమెను చూసి నడవడం కూడా కష్టమని అంతా అనుకున్నారు. కానీ ఓ స్నేహితుడి సూచనతో సరదాగా క్రికెట్ ఆడటం ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత కెరీర్‌గా ఎంచుకుంది. 2018లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసి పరుగుల మోత మోగిస్తుంది. తాజాగా మాజీ క్రికెటర్ అంజుమ్ చోప్రాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన జీవిత ప్రయాణాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురైంది.'రోడ్డు ప్రమాదంతో నా జీవితం పూర్తిగా మారిపోయింది. ఆ రోజులను తలుచుకోవడమే కష్టంగా ఉంది. ఆ బాధను భరించలేక చచ్చిపోవాలనుకున్నాను. పలుమార్లు ఆత్మహత్యాయత్నం కూడా చేశాను. నిరంతరం నన్ను ఆత్మహత్య ఆలోచనలు వెంటాడేవి. కానీ నాకు నా తల్లిదండ్రులు అండగా నిలిచారు. ముఖ్యంగా మా అమ్మ నేను కోలుకోవడంలో కీలక పాత్ర పోషించింది. అయితే అది అంత సులువుగా జరగలేదు. ఓ రోజు నేను బార్‌లో కూర్చున్నప్పుడు నార్త్ వెస్ట్ క్రికెట్ కోచ్.. మహిళా క్రికెటర్ల కోసం వెతుకుతూ మా వైపు వచ్చాడు. నా ఫ్రెండ్స్ వెంటనే నేను క్రికెట్ ఆడుతానని ఆయనతో చెప్పారు. ఆ సమావేశం నా జీవితాన్ని మలుపు తిప్పింది. అయితే క్రికెట్‌లోకి వచ్చే ముందు నేను మళ్లీ జావెలిన్ త్రోయర్‌గా రాణించేందుకు ప్రయత్నించాను. కానీ ఆ దేవుడు నా విధిరాతలో క్రికెటర్ కావాలని రాసాడేమో.. అందుకే జావెలిన్ త్రోయర్ కావాల్సిన నేను క్రికెటర్ అయ్యాను.'అని టాజ్మిన్ బ్రిట్స్ చెప్పుకొచ్చింది. జీవితంలో ప్రతీ ఒక్కరికి రెండో ఛాన్స్ లభిస్తుందని, ఆ అవకాశం కోసం ఎదురు చూడాలని బ్రిట్స్ జీవిత ప్రయాణం సూచిస్తోంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...









# 500 కోట్ల క్లబ్‌లో కాంతారా

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మరో ఘనతను సొంతం చేసుకుంది. విడుదలైన 9 రోజుల్లోనే రూ.500 కోట్ల క్లబ్‌లో స్థానం సొంతం చేసుకుంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా సాధించిన వసూళ్లను తెలుపుతూ నిర్మాణసంస్థ తాజాగా పోస్టర్ విడుదల చేసింది. వరల్డ్ వైడ్‌గా రూ.509 కోట్లు సాధించినట్లు తెలిపింది. ఇప్పటికే పలు సినిమాల రికార్డులు తిరగరాసిన 'కాంతార 1'.. ఇప్పుడు 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన రెండో సినిమాగా నిలిచింది. త్వరలోనే మొదటి స్థానంలోకి వెళ్లే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ ఏడాదిలో విడుదలైన 'ఛావా' రూ.600 కోట్లతో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల వరుసలో టాప్‌లో ఉంది. 'కాంతార 1' థియేటర్‌లలో హౌస్‌ఫుల్ బోర్డులతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. దీంతో ఈ రికార్డును మరికొన్ని రోజుల్లోనే బీట్ చేసి టాప్‌వన్‌లో నిలిచే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సినిమా విజయం సాధించడంతో రిషబ్ వరుస ఇంటర్వ్యూలతో దీన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇండస్ట్రీలో ఎంతోమంది టాలెంటెడ్ దర్శకులు ఉన్నారు. వారందరితో పోలిస్తే నేను చిన్న పిల్లాడిని. కానీ, వాళ్లందరూ కాంతారపై ప్రశంసలు కురిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఈ విజయం నా బాధ్యతను రెట్టింపు చేసిందని చెప్పారు.




## మరో అద్భుతం త్వరలోనే అంటూ మహేశ్ విషెస్

టాలీవుడ్‌కు ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన దర్శకుడు.. ఆర్ఆర్ఆర్‌తో తెలుగు చలనచిత్ర పరిశ్రమను అంతర్జాతీయంగా అందలం ఎక్కించిన దర్శక ధీరుడు రాజమౌళి. అక్టోబర్10న జక్కన్న పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఒక స్పెషల్ ఫొటోతో విషెస్ చెప్పారు. రాజమౌళితో దిగిన ఫొటో పంచుకున్న మహేశ్.. 'ఇండస్ట్రీలో ఉన్న ఒకేఒక్క దర్శకధీరుడు రాజమౌళికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు తెరకెక్కించేవన్నీ అద్భుతాలే. మీ నుంచి మరో అద్భుతం త్వరలోనే రానుంది' అని రాసుకొచ్చారు. అందులో మహేశ్ ఎస్ఆర్ఎంబి29 లుక్‌లో ఉండడంతో ఈ ఫొటో వైరల్ అవుతోంది. ప్రస్తుతం మహేశ్ – రాజమౌళిల కాంబినేషన్‌లో ఈ మూవీ తెరకెక్కుతోంది. భారీస్థాయిలో రానున్న ఈ ప్రాజెక్ట్‌కు 'వారణాసి' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. నవంబర్ 16న దీన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారం. ఇందులో మహేశ్ సరసన ప్రియాంకచోప్రా కథనాయికగా నటించనున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు.

## రాజాసాబ్‌లో మాస్ లుక్‌లో ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించే సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న సంగతి తెలిసిందే. కల్కి సూపర్ హిట్ తర్వాత చేతి నిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు మన డార్లింగ్. కాగా ఈ మూవీ లిస్ట్ లో రాజసాబ్ మూవీ పై భారీ అంచనాలు ఉన్నాయి. డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త లుక్ లో కనిపించనున్నారు. ఇప్పటికే చిత్ర బృందం కొన్ని పోస్టర్లు, గ్లింప్స్ విడుదల చేసి ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ప్రభాస్ కి సంబంధించిన ఓ కొత్త వీడియో ట్రెండింగ్ అవుతుంది. ఇందులో ప్రభాస్ మాస్ లుక్ లో తలపాగ.. రంగు రంగుల డ్రెస్సింగ్ తో స్టెప్ లేస్తు కనిపించారు. ప్రజంట్ ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది



## ఓటిటిలోకి కిష్కింధపురి



బెల్లకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కిష్కింధపురి' కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందింది. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జీ5 వేదికగా అక్టోబర్ 17 నుంచి స్ట్రీమింగ్ కానుంది. దీని ఓటీటీపై కొన్ని రోజులుగా ఎన్నో తేదీలు సోషల్ మీడియాలో షేర్ అయ్యాయి. ఇప్పుడు జీ5 ఈ తేదీని అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 17 సాయంత్రం 6 నుంచి ఈ సినిమా ఓటీటీలోకి అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించింది. అలాగే అక్టోబర్ 19 సాయంత్రం జీ టీవీలో దీన్ని ప్రదర్శించనున్నట్లు తెలిపింది. రాఘవ్ (బెల్లంకొండ సాయిశ్రీనివాస్), మైథిలి (అనుపమ) ప్రేమికులు. ఆ ఇద్దరూ మరొక స్నేహితుడు (సుదర్శన్)తో కలిసి ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌసెస్ టూర్స్‌ని నిర్వహిస్తుంటారు. థ్రిల్ కోరుకునేవాళ్లందరినీ కలిపి ఓ పాడుబడిన బంగ్లాల్లోకి తీసుకెళ్లి అక్కడ దెయ్యాలు ఉన్నాయని నమ్మిస్తూ థ్రిల్ పంచడమే ఆ టూర్ ఉద్దేశం. అలా ఓసారి 11 మందితో కలిసి కిష్కింధపురి అనే ఊరి పరిసరాల్లో ఉన్న సువర్ణమాయ అనే రేడియో స్టేషన్‌కి వెళతారు. 1989లోనే పాడుబడిన స్టేషన్ అది. సువర్ణమాయలోకి అడుగుపెట్టిన 11 మందిలో ఎవరినీ వదిలిపెట్టనని వార్నింగ్ ఇస్తుంది వేదవతి. ఆ తర్వాత అందులోని ఓ చిన్నారి టార్గెట్ అవుతుంది. అది పసిగట్టిన రాఘవ్ తన ప్రాణాల్ని అడ్డుపెట్టి దెయ్యానికి ఎదురెళతాడు. మరి ఆ చిన్నారిని రక్షించాడా? మిగిలినవాళ్ల పరిస్థితి ఏమిటి? అసలు ఆ వేదవతి ఎవరు? ఎందుకు దెయ్యంలా మారింది? సువర్ణమాయ స్టేషన్‌తో ఆమెకున్న సంబంధం ఏమిటి? అందులోకి వెళ్లిన వాళ్లని ఎందుకు చంపేస్తోంది?అన్నది చిత్ర కథ.

## రామ్..ఆంధ్రా కింగ్



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, దర్శకుడు మహేష్ బాబు పి కాంబోలో తెరకెక్కుతున్న యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్. ఇందులో కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తుండగా, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణెళిష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమాకి వివేక్ / మెర్విన్ సంగీతం అందిస్తుండగా. ఫస్ట్ ట్రాక్ నువ్వుంటే చాలే ప్రోమోస్ పాట పై చాలా బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ లిరికల్ వీడియోను రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ఇక ఈ సాంగ్ రిలీజ్ అయిన కొద్ది సేపటికే ట్రెండింగ్ అయింది కూడా. ఇటీవల ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 28న రిలీజ్ చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ 'మైత్రీ మూవీ మేకర్స్' అనౌన్స్ చేసింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేసింది.. ' ఈ ఏడాది మీ జీవితాన్ని బిగ్ స్క్రీన్‌పై తిరిగి చూడడానికి రెడీగా ఉండండి. ఆంధ్ర కింగ్ తాలూకా నవంబర్ 28న గ్రాండ్ రిలీజ్' అంటూ రాసుకొచ్చారు. అలాగే తాజాగా ఈ మూవీకి సంబంధించి మరో అప్ డేట్ వచ్చింది.. మేకర్స్ ఈ మూవీ టీజర్ రిలీజ్ వివరాలను వెల్లడించారు. అక్టోబర్ 12న విడుదల కాబోతున్న టీజర్‌లో రామ్, భాగ్యశ్రీ మధ్య ఉండే సీన్ సినిమాటిక్ థీమ్‌ను హైలైట్ చేసేలా ఉన్నయట. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు ప్రేక్షకుల్ని ఆకట్టుకోగా.. మరి టీజర్ ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.



## వర్కింగ్ అవర్స్ కారణంగా భారీ ప్రాజెక్ట్‌లకు దూరం

### దీపికపై ఆరోపణల నేపథ్యంలో సంచలన కామెంట్స్

కల్కి 2 నుంచి ఔట్ అయ్యాక దీపికా పడుకొణె ఏదో విషయంలో ఈ మధ్య వార్తల్లో ఉంటున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో చాలామంది హీరోలు 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారని అగ్ర కథానాయిక దీపికా పడుకొణె అన్నారు. వర్కింగ్ అవర్స్ కారణంగా ఆమె భారీ ప్రాజెక్ట్‌ల నుంచి వైదొలిగారని వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై ఎట్టకేలకు తాజాగా ఆమె స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒక ఆత్మాభిమానం ఉన్న నటిగా నన్ను ఇబ్బందిపెట్టే వాటిని అంగీకరించను. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చాలామంది సూపర్‌స్టార్‌లు, అగ్ర హీరోలు ఎన్నోఏళ్లుగా 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారు. ఇదేం రహస్యం కాదు. కానీ, ఇన్నేళ్లలో ఈ విషయం ఎప్పుడూ వార్తల్లో నిలవలేదు. ఇప్పుడు వాళ్ల పేర్లు చెబితే మొత్తం విషయం తప్పుదోవ పడుతుంది. అందుకే వాళ్ల పేర్లు చెప్పాలనుకోవడం లేదు. కానీ, చాలామంది హీరోలు 8 గంటలే పని చేస్తారని అందరికీ తెలిసిన విషయమే. అంతేకాదు.. వారిలో చాలామంది సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే షూటింగ్‌లలో పాల్గొంటారు. వారాంతాల్లో పని చేయరని తెలిపారు. న్యాయంగా పోరాటం చేస్తున్న కారణంగా మీరు ఇబ్బందిపడ్డారా అని అడిగిన ప్రశ్నకు దీపిక స్పందించారు. నేను దీన్ని చాలాసార్లు ఎదుర్కొన్నాను. ఇది కొత్తేం కాదు. దీన్ని ఎలా వెల్లడించాలో కూడా నాకు తెలియడం లేదు. ఎన్నో పోరాటాలను నిశ్శబ్దంగా ఎదుర్కొన్నాను. కానీ, కొన్ని కారణాల వల్ల అవి బహిరంగంగా మారతాయి. నేనెప్పుడూ దేనిపైనా స్పందించను. నిశ్శబ్దంగా యుద్ధాలను చేయడం మాత్రమే నాకు తెలుసు. అలా చేస్తేనే అది గౌరవంగా, హుందాగా ఉంటుంది' అని దీపిక సమాధానమిచ్చారు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605521

# టీఆర్పీ బంద్ విజయవంతం

**బలంలేని జీవో తెచ్చి బీసీలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

- **గీతా భవన్, అలుగునూర్ చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మ దహనం..**
- **బీసీల ద్రోహి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా డిమాండ్..**



**నేటి సాక్షి, తిమ్మాపూర్ :** కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీ రిజర్వేషన్స్ 42% అమలు చేస్తానన్న విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన రాష్ట్ర బంద్ విజయవంతమైంది. జిల్లా కేంద్రంలో రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా టీఆర్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కరీంనగర్ గీత భవన్ చౌరస్తాతో పాటు అలుగునూర్ చౌరస్తాలో నిరసన తెలిపి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార అఖిల్ పాషా మట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బీసీలపై కపట ప్రేమను చూపుతున్నదని మరోసారి రుజువైందన్నారు.పనికిరాని జీవో9 రిలీజ్ చేసి, బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నట్లు చెప్పి, హైకోర్టు ద్వారా రిజర్వేషన్లు రద్దయ్యేలా చేసి బీసీల నోటికాడి బుక్కను లాక్కుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని చెప్పుకొచ్చారు. బీసీల ఓట్లతో రేవంత్ రెడ్డి గద్దెనెక్కి, బీసీ ప్రజల పట్ల వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. బహుజనుల వాటా 96% ఉంటే, 4% మాత్రమే అగ్రవర్ణాలదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. బీసీ రాజ్యాధికారం సాధించేవరకు, బీసీ ముఖ్యమంత్రిని చేసుకునే వరకు తీన్మార్ మల్లన్న నాయకత్వంలోని రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు భుత్కూరి మధు, శివరాత్రి మోహన్, బుర్ర అశోక్, దురుశెట్టి చెందు, నేరేళ్ళ శ్రీకాంత్, సిరిసిల్ల అంజయ్య, గుండ సాయి, మంథని శ్రీకాంత్, అరుణ్, బుర్ర మల్లేశం, వెంకటేష్, చామన పెల్లి లక్ష్మీ, శంకరా చారి, జింక లావణ్య, ఎగుర్ల రమేష్, సులేమాన్, శ్రీనివాస్, మాచర్ల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోషన్ మా -ఉప్పు, చక్కెర, నూనె వాడకంపై అవగాహన

- **ఐ సి డి ఏస్ ప్రాజెక్టు జగిత్యాల రూరల్ హస్నాబాద్ గ్రామంలో మరియు భీమారం మండలంలోని కాచారం, విలయతాబాద్ గ్రామాలలో పోషణ మా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.**



**నేటి సాక్షి :** ఉప్పు, చక్కెర, నూనె, ఎక్కువ వాడడం వలన అనేక రకాల రోగాల బారిన పడుతున్నారు. ఉప్పు మనిషి ప్రతిరోజు ఆహారంలో మూడు నుండి 5 గ్రాములు మాత్రమే తీసుకోవలెను. ఉప్పు ఎక్కువ తీసుకోవడం వలన తొందరగా వృద్ధాప్యం వస్తుంది. తలనొప్పి వస్తుంది హార్ట్ పై ప్రభావం చూపిస్తుంది.నూనె ఎక్కువ వాడడం వలన గుండె చుట్టూ వాల్స్ కూడుకపోవడం అలాగే ఫ్యాట్ పెరగడం లాంటి అనారోగ్యాలకు గురి అవుతారు. చక్కెరను పురుషులు 36 గ్రాములు, స్త్రీలు 25 గ్రాములకు మించి రోజు వాడకంలో తీసుకోకూడదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వాళ్ళు చేసిన కేలరీలో 10% కన్నా తక్కువ చక్కెర తీసుకోవాలి అని తెలుపడం జరిగింది. పండ్లు కూరగాయలు లో సహజంగా లభించే చక్కెర ఆరోగ్యానికి హాని చేసేది కాదు. చక్కెర వాడకానికి బదులుగా బెల్లము, తేనె వాడ వచ్చు. పిల్లలు, తల్లులు, ఆరోగ్యంగా ఉండాలన్న ఉప్పు చక్కెర నూనె వాడకం తగ్గించాలి. అని సిడిపిఓ మమత మేడం గారు వివరించారు. మంచి పోషకాలు గల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు సీజనల్ లో వచ్చే పండ్లు అన్ని కూడా తప్పకుండా తినాలి ఆకుకూరల పొడి చేసి గాని, వండుకొని గాని తినవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత మేడం గారు, సూపర్వైజర్స్ నిర్మల, భాగ్యలక్ష్మి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు గౌతమి, రాజేశ్వరి, అంగన్వాడి టీచర్స్ శైలజ,లత,లక్ష్మి, సులోచన, వనజ,ఆశ వర్కర్లు కళావతి, తిరుపతమ్మ,గర్భిణీలు,బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

# నాణ్యమైన పరిశోధనలే యూనివర్శిటీ ప్రతిష్టకు ప్రాణం

**అపోలో వర్శిటీ వీసీ డా. హెచ్. వినోద్ భట్**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, అక్టోబర్ 10:** చిత్తూరు మురకంబట్టులోని ది అపోలో యూనివర్శిటీలో శుక్రవారం "రైట్ ఇట్ రైట్ – రోడ్ మ్యాప్ ఫర్ అకాడమిక్ రైటింగ్" అనే అంశంపై ఒక రోజు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌లోని అలైడ్ హెల్త్ సైన్సెస్ విభాగం, డైరెక్టరేట్ ఆఫ్ రీసెర్చ్ సంయుక్తంగా డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో నిర్వహించాయి. ది అపోలో యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ %-% "విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠకు పరిశోధనల నాణ్యతే ప్రాణం. ప్రతీ ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్ పరిశోధనలో క్వాలిటీ, నైతిక విలువలు పాటించడం అత్యంత అవసరం. కొత్త రీసెర్చ్ పాలసీ అమలుతో అపోలో యూనివర్శిటీ రీసెర్చ్ రంగంలో విశేష పురోగతిని సాధిస్తోంది. అకాడమిక్ రైటింగ్ అనేది పరిశోధనలో మూలాధారం %-% పత్రాలు పబ్లిషింగ్ ప్రమాణాలకు అనుగుణంగా రాయగలిగితేనే పరిశోధనకు గుర్తింపు లభిస్తుంది," అన్నారు. నాణ్యమైన పరిశోధన మాత్రమే విశ్వవిద్యాలయాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్తుంది," అని విశదీకరించారు. డా. భట్ ఈ సందర్భంగా ఇటీవల పత్రికల్లో పబ్లిష్ అయిన అపోలో యూనివర్శిటీ ప్రొఫెసర్లు డా. రామయ్య ఇటుమల్ల, డా. సత్యనారాయణ రచించిన పరిశోధనా వ్యాసాలను ప్రశంసించి, వారిని అభినందించారు.ప్రధాన వక్తలుగా న్యూరాసిమ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో డా. రమేష్.ఎస్.వి., ఆప్టో రీసెర్చ్ అకాడమీ వ్యవస్థాపకుడు డా. గోపినాథ్ మాధేశ్వరన్ పాల్గొని, పరిశోధనా పత్రాల రచన, సరైన జర్నల్ ఎంపిక, సమర్థవంతమైన రైటింగ్ స్ట్రాటజీలు, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన ప్రచురణా నైతికతలపై విలువైన సూచనలు అందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ %-% రీసెర్చ్ డా. ఉషా అడిగా, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె. భాస్కర్‌రెడ్డి, అలైడ్ హెల్త్ సైన్సెస్ హెచ్.ఓ.డీ డా. సుచరిత పి, వివిధ విభాగాల అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి భారీ ఊరట



- **ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ**
- **ఏపీ ప్రభుత్వానికి, సిట్ అధికారులకు సుప్రీం నోటీసులు**
- **నాలుగు వారాల పాటు కేసును వాయిదా వేసిన ధర్మాసనం**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** ఏపీలో కూటమి ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేస్తున్న లిక్కర్ స్కాం కేసులో చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి, తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి భారీ ఊరట లభించింది. అక్రమ లిక్కర్ కేసులో 39వ నిందితునిగా సిట్ అధికారులు చేర్చడంతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్‌కు పిటీషన్ దాఖలు చేశారు. ఆ పిటీషన్‌ను హైకోర్టు ఈనెల 7వ తేదీన కొట్టివేయడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు ఏ సంబంధం లేకుండా అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేయడానికి సిట్ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని, ఆ కేసులో తనను అరెస్టు నుంచి తప్పించాలని సర్వోన్నత న్యాయస్థానంకు విన్నవించారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తరపున న్యాయవాదులు ఆ విషయాన్ని ధర్మాసనం ముందుకు తీసుకువెళ్లగా ఏపీ ప్రభుత్వం, సిట్ అధికారుల తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్‌రోహిత్గి, సిద్ధార్థ్‌లూత్రా, సిద్ధార్థ్ అగర్వాల్‌లు ఎట్టి పరిస్థితుల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వరాదని తమ వాదనలను వినిపించారు. రెండు వైపులా వాదనలు విన్న ధర్మాసనం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అరెస్టు చేయవద్దని ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు ఏపీ ప్రభుత్వానికి, సిట్ అధికారులకు నోటీసులు పంపుతూ కేసును నాలుగు వారాలకు వాయిదా వేసింది. దీంతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి భారీ ఊరట లభించినట్లయ్యింది.

# పొగాకు, పొగాకు రహిత సమాజం కోసం అవగాహన సదస్సు...



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** పొగాకు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి ఆరోగ్యానికి కాపాడుకోవాలని డాక్టర్ రేణుక పిలుపునిచ్చారు. శుక్రవారం చంద్రుర్తి మండలం లింగంపేట గ్రామంలో టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేణుక మాట్లాడుతూ లక్ష్యంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పొగాకు వలన కలిగే నష్టాలను వివరిస్తూ పొగాకు వలన క్యాన్సరు స్ట్రోక్, గుండెపోటు, ఊపిరితిత్తులు మరియు ఇతర అనారోగ్య సమస్యలకు గురైన ప్రమాదం ఉందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దిన, ఆశా వర్కర్లు సురేఖ, సరోజన గ్రామ ప్రజలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# ఆ మార్గం తిరిగి ప్రారంభించాలి

**తిరుపతి ఎంపీ గురుమూర్తి**


MADDILA GURUMOORTHY
MEMBER OF PARLIAMENT (LOK SABHA)
Tirupati Constituency – A.P.





**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్ సమీపంలో దక్షిణం వైపు మార్గాన్ని తిరిగి ప్రారంభించాలని తిరుపతి ఎంపీ డా. గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. ఆ మార్గం మూసివేత కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందుల గూర్చి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కి లేఖ రాయడంతోపాటు, చరవాణి ద్వారా ఆయనతో చర్చించారు. ఎం.ఆర్.పల్లి, శ్రీనివాసనగర్, పద్మావతి నగర్, ఎస్.వి.నగర్ ప్రాంతాల ప్రజలు ఈ మార్గాన్ని ప్రధానంగా వినియోగిస్తున్నారు. ప్రస్తుతం మార్గం మూసివేత కారణంగా ప్రజలు రెండు కిలోమీటర్ల దూరం తిరిగి ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు. అంతేకాక, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో భద్రతా కారణాల వల్ల ఉత్తర ద్వారం మూసివేయడం కూడా ప్రజలకు అదనపు ఇబ్బందులను కలిగిస్తోందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం దక్షిణ మార్గాన్ని తిరిగి ప్రారంభించి, 'రోటేటింగ్ గేట్' ఏర్పాటు చేసి నియంత్రిత ప్రవేశం కల్పించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఇందుకు అవసరమైన నిధులను తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల ద్వారా అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు.

# అర్కల కామేష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

**తెలిపిన సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి..**



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి వారి జన్మదినము సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గము బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ని శ్రీనగర్ కాలనీలోని వారి నివాసములో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మరియు కార్తీక్ రెడ్డి కామేష్ రెడ్డి ని ఘనంగా శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ.రామన్ యాదవ్ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎలమేటి సుమంత్ రెడ్డి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
10
శనివారం
10 అక్టోబర్ 2025

# ఘనంగా ఎస్.కె రమణారెడ్డి జన్మదిన వేడుకలు

- **ఏ కొత్తకోటలో ఘనంగా ఎస్.కె రమణారెడ్డి అన్నగారికి జన్మదిన వేడుకలు**

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండలంలోని పంచాయతీ కేంద్రం ఏ కొత్తకోటలో హరిహర హనుమదీశ్వర అయ్యప్ప సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోయకొండ మాజీ చైర్మన్ ఎస్.కె వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఏ కొత్తకోటలో నిర్మాణంలో ఉన్న పలు ఆలయాల ఆవరణంలో కూటమి పార్టీల నాయకులు సన్నిహితుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరిగాయి భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఎస్.కె వెంకటరమణారెడ్డి ప్రసంగిస్తూ తన జీవితకాలం ఆలయాల పునర్నిర్మాణానికి ప్రజాసేవకు అంకితం చేస్తానని అన్నారు ఏ కొత్తకోటలో ఆలయాలతో పాటు పేద ప్రజల వివాహ మహోత్సవాలకు కళ్యాణ మండపాన్ని సైతం నిర్మిస్తున్నట్లు వివరించారు కళ్యాణ మండపంలో నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు కూటమి ప్రభుత్వ హయాంలో శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు ఈ సందర్భంగా ఆయన బోయకొండ



గంగమ్మ ఆశీస్సులు కోసం అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి మాజీ బోయకొండ చైర్మన్ రతీ దేవి సోమల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు కూటమి పార్టీల నాయకులు జల్లి మనోహర ఏటవాకిలి సోమశేఖర్ రెడ్డి పుంగనూరు నియోజకవర్గ బిజెపి నాయకుడు అయుబ్ ఖాన్ వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఎస్కేఆర్ సన్నిహితులు పాల్గొన్నారు

# రేషన్ డీలర్ల కమిషన్లను వెంటనే చెల్లించాలి

**నారాయణపేట సిపిఐ డిమాండ్**



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 10 :** నారాయణపేట జిల్లాలోని వివిధ గ్రామాలలో కొనసాగుతున్న ప్రభుత్వ రేషన్ షాప్ ల కమిషన్లను వెంటనే చెల్లించాలని నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మరికల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలుగా డీలర్లు కమిషన్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన వివరించారు. పేట జిల్లాలో డీలర్లు కమిషన్ల కోసం ఎదురు చూస్తున్నారని ఆయన వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కమిషన్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం చూడాలని ఆయన కోరారు. లేనియెడల డీలర్ల తో సిపిఐ ఆధ్వర్యంలో విక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# మానస దేవికి బంగారు అభరణాల బహుకరణ



**నేటి సాక్షి గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్ ) :** మండలంలోని చొక్కారావు పల్లి చెందిన అరికొంతం పద్మ మునిందర్ రెడ్డిలు దంపతులు భక్తిశ్రద్ధలతో శ్రీ మానస దేవికి బంగారు అభరణాలు బహుకరించారు ఆలయ కమిటీ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది ఈ బహుకరణ కార్యక్రమంలో అర్చకులు అమర్నాథ్ శర్మ ప్రత్యేక పూజలు ఆలయ కమిటీ సభ్యులు సైతం పాల్గొన్నారు అమ్మవారికి అర్పించిన ఈ బంగారు ఆభరణాలు దేవస్థాన సమృద్ధికి తోడ్పడుతుందని భక్తులు విశ్వాసానికి ఇది పేరణగా నిలుస్తుందని ఆలయ కమిటీ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా అరకొంతం పద్మ మునీందర్ రెడ్డిల దంపతులు మాట్లాడుతూ తమ కుటుంబాన్ని సుఖం ఆనందం ఏర్పడాలని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సంకల్పంతో అమ్మవారికి బహుకరించి అర్పించామని పేర్కొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి


**ఏబీవీపీ మరికల్ శాఖ**




**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 10 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలాన్ని సాధించుకొని అనేక సంవత్సరాలు గడుస్తున్నా, ప్రభుత్వ కళాశాల మాత్రం ఏర్పాటు కాలేదని,ప్రభుత్వాలు మారినా, మరికల్ మండలం విద్యార్థుల బతుకులు మాత్రం మారలే మా విద్యార్థుల కల నిజం కావాలి అంటే, ప్రభుత్వ కళాశాల నిర్మాణం కావాలి మా గ్రామం,మా కళాశాల,మా దేశం విద్యార్థి శక్తి,దేశ శక్తి,! ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలి మా పేద విద్యార్థుల బతుకులు మార్చాలి ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నగర కార్యదర్శి యజ్ఞ భారత్ మాట్లాడుతూ పై అధికారులు స్పందించి ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలి, మరి అలాగే ఏబీవీపీ నాయకులు సూరిటీ.బన్నీ మాట్లాడుతూ 500 కు పైగా పేద విద్యార్థులు ఇతర జిల్లాలకు వెళ్లి చదువుకోవడం మన మండలానికి చాలా బాధాకరం అంటూ ఈ కార్యక్రమంలో రాకేష్,రాయుడు,బాలరాజ్,రవి పాల్గొనడం జరిగింది.

# నా జీతం రూ,4,000 ఇచ్చారు

**జిన్నారం గ్రామపంచాయతీ సిబ్బంది వెంకటయ్య ఆవేదన....**



**నేటి సాక్షి, నారాయణపేట,అక్టోబర్ 10 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని జిన్నారం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ లో సిబ్బంది గా పనిచేస్తున్న వెంకటయ్య తనకు గత నెల జీతం వేల రూపాయలు ఇచ్చారని తెలిపారు.. శుక్రవారం మరికల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామపంచాయతీలలో ఇస్తున్న సిబ్బందికి ప్రతి నెల రూ,9500లు వేస్తున్నారని ఆయన తెలిపారు. కానీ నాకు మాత్రం జీతం కేవలం 4000 రూపాయలు ఇచ్చారని ఇబ్బంది వెంకటయ్య వివరించారు. అధికారులు స్పందించి నాకు ప్రతి నెల రూ, 9500 లు వచ్చే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈరోజు మురుగు కాలువలో పనిచేసుకుంటూ గ్రామానికి శుభ్రం చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. తనపై దయ ఉంచాలని ఆయన మండల అధికారులను కోరారు.

# అగ్రకులాలు చేస్తున్న కుట్రలను బీసీలు తిప్పికొట్టాలి



- **రిజర్వేషన్లు దక్కకుండా అగ్రకులాలు చేస్తున్న కుట్రలను బీసీలు తిప్పికొట్టాలి.**

**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి అక్టోబర్ 10:** స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు చట్టాన్ని ఆమోదించకుండా మోడీ ప్రభుత్వం వ్యవహరించడం వల్లనే రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల ప్రక్రియలో అనేక ఆటంకాలు కలుగుతున్నాయనీ బీసీ హక్కుల సాధన సమితి ప్రధాన కార్యదర్శి చింతకింది. కుమారస్వామి అన్నారు. మండల కేంద్రము అయిన నల్లబెల్లి అంబేద్కర్ సెంటర్లో కార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టాన్ని గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ బీసీ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి ఆమోదించవలసిన బీసీ ప్రధాన మంత్రిని అంటున్న మోడీ బీసీల ఎడల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగానే తెలంగాణలో బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా పోతున్నాయ న్నారు. బీసీల రిజర్వేషన్లు అమలు జరగాలంటే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం ఒక్కటే మార్గమని ఎందరో న్యాయకోవిదులు నిపుణులు చెప్పుతున్నా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్డినెన్స్ అని ఒకసారి జీవో అని ఒకసారి కాలయాపన చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల జీవో మీదా అగ్రకులాలు న్యాయస్థానాలకు వెళ్ళే అవకాశాలు కల్పించడం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్లు సాధించడానికి అన్ని రాజకీయ పార్టీలను బీసీ సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణ ద్వారా బలమైన ఉద్యమాన్ని నిర్మించి మోడీ ప్రభుత్వం బీసీ చట్టాన్ని 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ మోకా తప్పితే బీసీలు ఆగమై పోతారు కాబట్టి అన్ని రాజకీయ పార్టీల వెనుకాల ఉన్న బీసీలంతా రాజకీయాలకు అతీతంగా ఎక్కడికక్కడ జేఏసీలుగా ఏర్పడి బీసీ రిజర్వేషన్లను సాధించుకోవాలని అన్నారు అందుకు కావలసిన చొరవను బీసీ హక్కుల సాధన సమితి చూపుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ కడియాల క్రాంతి కుమార్,మండల నాయకులు కోల లింగయ్య,మామిళ్ల పెద్ద ఐలయ్య, జి రమేష్, బోడిగే నారాయణస్వామి,కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నాయకుడా..? సేవకుడా..? పాతులవత్ రఘునాయక్

- **బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రఘునాయక్**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామం పరిధికి చెందిన ఏనుగు చెరువు తండా.. రఘు నాయక్ మాట్లాడుతూ.. పెద్దపల్లి నాగారం గ్రామం పెట్రోల్ బంక్ నుండి ఏనుగు చెరువు తండ వరకు పూర్తిగా రోడ్డుకు అడ్డంగా చెట్లు రావడంతో.. సొంత డబ్బులతో.. ఏనుగు చెరువు తండా వెళ్లే దారి పూర్తిగా.. చెట్లను తీసివేయడం జరిగింది.. గత కొద్ది రోజులుగా.. మూలమలుపులు ఎక్కువగా ఉండడం వలన చీకటి అయిపోతే విద్యుత్ లైట్లు లేకపోవడంతో చెట్లు పూర్తిగా రోడ్డుకు అడ్డంగా ఉన్న కారణంగా.. రోడ్డుపై వెళ్లే వాహనదారులకు చాలామంది ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకున్న రఘునాయక్ వెంటనే స్పందించి.. సొంత డబ్బులతో.. మూలమలుపులలో చాలామంది చెట్లు పెద్ద ఎత్తున ఉన్న కారణంగా.. కింద పడే అవకాశం ఉంది అంటూ.. ఏనుగు చెరువు



తండావాసులకు ఎలాంటి ఇబ్బందులు కలవకూడదని ఈ యొక్క కార్యక్రమం చేపట్టానని తెలియజేశారు ఏనుగు చెరువు తండా ప్రజలు రఘు నాయక్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో పెద్దపులినాగారం వాసులతోపాటు ఏను చెరువు తండా వాసులు ఈ పాల్గొనడం జరిగిందని తెలియజేశారు

# సర్వాయ్ పాపన్న స్ఫూర్తి ఆదర్శనీయం: కెఎల్ఆర్



- **బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టడమే కాంగ్రెస్ లక్ష్యం.**
- **రిజర్వేషన్ల విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ... బహుజనుల ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మహేశ్వరం మండలం అమీర్ పేటలో ఓటచోరీ పై సంతకాల సేకరణలో భాగంగా తెలుగు చక్రవర్తి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలని భూస్వాములు, జాగీర్ దార్లను ఎదిరించిన యోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. తెలంగాణ పౌరుషాన్ని మొఘల్ సామ్రాజ్యానికి చూపి... గోల్కొండ కోటపై విజయపతాకం ఎగరేసిన సామ్రాట్ సర్దార్ జీ అన్నారు.ఆయన స్ఫూర్తితోనే బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి 42శాతం రిజర్వేషన్లు కల్పించారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.హైకోర్టు తీర్పు నేపథ్యంలో తాత్కాలికంగా ఎన్నికలు వాయిదా పడ్డా... పార్టీపరంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఇచ్చిన రిజర్వేషన్లలో వెనక్కి తగ్గబోమని కిచ్చెన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
10 అక్టోబర్ 2025


# గుండెపోటుతో మరణించిన సురేష్ బాబుకి నివాళులు

- చిలుకూరు మండల కేంద్రం లో గుండెపోటుతో మరణించిన సురేష్ బాబుకి నివాళులర్పించిన... బొల్లం మల్లయ్య
- దొడ్డా సురేష్ బాబు భౌతికక్కాయని తన భుజాలపై మోసిన కోదాడమాజీ శాసనసభ్యులు



**నేటి సాక్షి చిలుకూరు మండలం :** మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతాల కోసం యుద్ధం చేసిన మహోన్నత వ్యక్తి, నాకు అత్యంత ఆప్తుడు సన్నిహితుడు దొడ్డా సురేష్ బాబు ఇంక మన మధ్యన లేడు అనే ఆలోచన జీర్ణించుకోలేని పరిస్థితి. ఇది అబద్ధం అయితే బాగుండు అనిపిస్తుంది.రాజకీయాలకు అతీతంగా ఉన్నత విలువలతో కూడిన రాజకీయం చేస్తూ ఎంతో మంది హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోవడమే కాకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాలతో ప్రజలను చైతన్యం చేసిన వ్యక్తి సురేష్ బాబు. సురేష్ బాబు లాంటి వ్యక్తిని కోల్పోవడం వ్యక్తిగతంగా, పార్టీ పరంగా తీర్చలేని లోటు. దొడ్డా సురేష్ బాబు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అన్నారు.లి ఈ కార్యక్రమంలో ,చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామ చారి,మాజీ జడ్పీటిసి బట్టు శివాజీ నాయక్, మాజీ జెడ్పీ కో ఆప్షన్ షేక్ జానిమియ,పిఎసియస్ ఛైర్మన్ అలసగాని జనార్ధన్,తాళుౣరి శ్రీనివాస్, మండల పార్టీ కార్యదర్శి అంబాల రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లంకొండ నాగయ్య,కోండా అన్నపూర్ణ, మైనార్టీ అధ్యక్షులు పాషా, కార్యదర్శి షేక్ మీరా,కాశయ్య లింగరాజు.శ్రీను, నర్సయ్య, పాల్గొన్నారు...

# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ



- ధన్వాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ
- పేట జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు..

**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 10 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను నారాయణపేట జిల్లా విద్యాధికారి డాక్టర్ గోవింద రాజ్ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి వారికి పలు సూచనలు చేయడం జరిగింది. విద్యార్థులు ప్రత్యేక లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని అట్టి లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలని చెప్పడం జరిగింది. ముఖ్యంగా చదువుల్లో వెనుకబడిన విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాలకు తగిన ప్రతిఫలం ఇవ్వాలని చెప్పారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం కు ప్రతినెల మూడో శనివారం రోజు తల్లిదండ్రుల్ని విద్యార్థులు తప్పనిసరిగా తమ వెంట పిలుచుకొని రావాలని సూచించారు. అలాగే పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకూడదని చెప్పారు. ప్రతిరోజు ఉదయం లేచి కఠినమైన అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అర్థంకాని విషయాలను రెండు మూడు పర్యాయాలు చదివి అర్థం చేసుకోవాలని ఒకవేళ అప్పటికి అర్థం కానీ పరిస్థితి ఉంటే ఉపాధ్యాయులను అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అందరికీ వైద్యం-అందుబాటులో కార్పొరేట్ వైద్య సేవలు

- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..
- 'నేడే'.. చిత్తూరు పార్లమెంటు సభ్యుల వారి ఆధ్వర్యంలో చిత్తూరులో మెగా ఉచిత వైద్య శిబిరం
- చిత్తూరు పి.వి.కే.యన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ దగ్గుమళ్ళ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)చిత్తూరు :** అందరికీ వైద్యం..., అందుబాటులో కార్పొరేట్ వైద్య సేవలు అనే నినాదంతో.. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., చిత్తూరు వేదికగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించ తలపెట్టారు. ఉన్నత ఆశయంతో.., గ్రామీణ ప్రాంతాలకు సైతం కార్పొరేట్ వైద్య సేవలను అందించి, ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి చేయూతనివ్వాలనే దృఢ సంకల్పంతో.., జిల్లా కేంద్రమైన చిత్తూరులోని పి.వి.కే.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆధ్వర్యంలో శనివారం (11-10-25) మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.., రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఇచ్చిన పిలుపుమేరకు .., కురుస్తున్న వర్షాల.. నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా.. ఆరోగ్య పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు .., చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం ,ఆరోగ్యశాఖ అధికారులు ప్రముఖ పాత్ర పోషించనున్నారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో పేరొందిన ప్రముఖ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించే.. నైపుణ్యం ఉన్న వైద్యులు ఇందులో పాల్గొంటారు. రక్త పరీక్షలు, కంటి పరీక్షలు, ఈసీజీ, యు. ఎస్. జి. పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు. ఎముకలు, మోకాలు,, గుండె, నరాలు, చెవి, ముక్కు, గొంతు, గర్భవతులు ( ప్రసూతి), చిన్నపిల్లలు, కంటికి సంబంధించి.., సుమారు 37 వ్యాధులకు ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందించడంతోపాటు, ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నారు. అలాగే 45 సంవత్సరాలు పైబడిన వారికి రీడింగ్ గ్లాసులను, వయోవృద్ధులకు వైద్యులు సూచించిన మేరకు కంటి అద్దాలను ఉచితంగా అందివ్వనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..., చిత్తూరులోని పీ.వీ.కే.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకొని, మెగా ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజారోగ్య పరిరక్షణ కోసం చేపట్టిన ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు..

# విద్యార్థుల్లో సాంకేతిక స్ఫూర్తికి రోబోటిక్స్ శిక్షణ బీజం వేసింది



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ .

**నేటి సాక్షి వికారాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను అందించేందుకు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (%=అా%)" కార్యక్రమం వికారాబాద్ జిల్లాలో విజయవంతంగా అమలైందని అన్నారు.శుక్రవారము వికారాబాద్ జిల్లాలోని సంగం లక్ష్మీ బాయి , (బాలికలు) ఉన్నత పాఠశాల ను సందర్శించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి ప్రదర్శనలను వీక్షించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారిలో సాంకేతికత పట్ల ఆసక్తిని పెంపొందించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని చూసి కలెక్టర్ విద్యార్థులను ప్రశంసించారు.శిక్షణ ప్రగతిని సమీక్షించి వారిని మరిన్ని ఆవిష్కరణల దిశగా ముందుకు సాగమని ప్రోత్సహించారు.. జిల్లా లో 5 పాఠశాలల్లో రోబోటిక్స్ వర్క్‌షాప్ నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మొత్తం 568 మంది విద్యార్థులు (వీరిలో 453 మంది బాలికలు, 115 మంది బాలురు) ఉత్సాహంగా పాల్గొన్నారు.శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించబడగా, ప్రతి పాఠశాలకు రోబోటిక్స్ కిట్లు అందించబడతాయని, భవిష్యత్తులో ఈ కిట్లు వారి ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంచి, నూతన ప్రాజెక్టులు రూపొందించేందుకు తోడ్పడతాయన్నారు.శిక్షణ పొందిన పాఠశాలలు: 1. జడ్ పి ఎచ్ ఎస్ బాయ్స్, వికారాబాద్ – 98 2. జడ్ పి ఎచ్ ఎస్ గర్ల్స్, వికారాబాద్ – 122 3. జడ్ పి ఎచ్ ఎస్ కొత్తగాడి – 97 4. కేజీబీవీ, వికారాబాద్ – 121 5. సంఘము లక్ష్మి బాయ్ టీ జి ఆర్ ఎస్(జి), ఎన్నెపల్లి – 130 ఈ కార్యక్రమము లో సోహం అకాడమీ వ్యవస్థాపకులు కొమరగిరి సహదేవ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జశ్వంత్ పాఠశాల ప్రిన్సిపల్ ,మేనేజ్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట కార్యక్రమాన్ని శుక్రవారం గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా చిలువకోడూర్ విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏఈ రాకేష్ రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ బోర్లకు నాసిరకం వైర్లను కాకుండా నాణ్యమైన వైర్లను వాడాలి కెపాసిటర్లను తప్పనిసరిగా అమర్చుకోవాలని రైతులు ఎలాంటి విద్యుత్ మరమ్మత్తులకైనా సొంతంగా ప్రయత్నించకుండా విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు 24 గంటలు అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కాల్ చేసి విద్యుత్ సంబంధిత సేవలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ మహేష్ లై ఇన్స్పెక్టర్ అఫ్ అబ్దుల్ లైన్మెన్ శ్రీధర్ అసిస్టెంట్ లైన్మెన్లు నరేష్ రమేష్ తిరుపతి రమేష్ రైతులు లింగారెడ్డి రామ్మోహన్ రెడ్డి రాజేశ్వరరావు లక్ష్మణరావు లచ్చన్న మునేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు

# జిల్లా స్థాయిలో 'సమాచార హక్కు చట్టం'పై అవగాహన

అధికారులకు శిక్షణా కార్యక్రమం




**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా ప్రజా పాలనలో పారదర్శకతను పెంపొందించడానికి సమాచార హక్కు చట్టం RTI Act కీలకమైనదని జిల్లా స్థాయి అధికారులు పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు జిల్లా సమాచార అధికారి డి.సి.ఓ. మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

**పారదర్శకతకు స.హ చట్టం అవసరం**

అవగాహన కార్యక్రమంలో మనోజ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు, ప్రభుత్వ విధానాల అమలు, పరిపాలనలో పారదర్శకతకు ఈ చట్టం ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా అధికారులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. ప్రతి అధికారికి చట్టం పట్ల పూర్తి అవగాహన అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇన్స్పెక్షన్ అండ్ పబ్లిసిటీ (%అా%) కార్యాలయ సూపరింటెండెంట్ ఎం.డి. షేక్ మాట్లాడుతూ, ప్రజలు తమ హక్కులను తెలుసుకోవడంలో ఈ చట్టం మార్గదర్శకంగా ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార అధికారి డి.సుబ్బారావు, సీనియర్ జర్నలిస్టులు గౌడ్, బి. మల్లేశం, నాగసంకర్, త్రినాథ్, స్వప్న, సమాజ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ నైపుణ్యాలపై ఉపాధ్యాయులందరికి ఈశిక్షణ

జగిత్యాల లో గణిత ఉపాధ్యాయులకు

A book on digital literary పై శిక్షణ కార్యక్రమం



**నేటి సాక్షి పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ అక్టోబర్ 10:** జగిత్యాల జిల్లాలో పనిచేయుచున్న పలు మండలాలలోని గణిత ఉపాధ్యాయులకు A book on digital literary' పై శిక్షణ కార్యక్రమం. జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కాలేజి మరియు ఈశా హై స్కూళ్లలో , కోరుట్ల రాష్మిధర్ తేజ కాలేజ్, కోరుట్ల గర్ల్స్ హై స్కూల్, మెట్పల్లి జ్ఞానోదయ డిగ్రీ కాలేజ్ లలోనిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా విద్యాధికారి శ్రీ రాము గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టుతున్నటువంటి డిజిటల్ లిట్రసి లో భాగంగా పలు డిజిటల్ నైపుణ్యాలపై ఉపాధ్యాయులందరికి ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యాయులు స్మార్ట్ క్లాస్‌రూమ్స్‌లో టెక్నాలజీని ఉపయోగించి బోధనను మరింత ఆసక్తికరంగా చేయగలరని, విద్యార్థులు ఆన్‌లైన్ క్లాసులు, డిజిటల్ లైబ్రరీలు, ఈ-లెర్నింగ్ వనరులను ఉపయోగించగలుగుతారని, ఈ శిక్షణలు విద్యార్థుల్లోని నైపుణ్యాలను పెంపొందించడానికి ఉపయోగపడతాయని తెలపడం జరిగింది.ఈ డిజిటల్ ట్రైనింగ్ లో భాగంగా విద్యార్థులకు కోడింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ లపై ఉపాధ్యాయులకు శిక్షణను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రాజేష్ గారు మరియు కోర్స్ డైరెక్టర్లు బండారి మధు గారు , జయసింహ రావు గారు నర్సింగరావు , ప్రసాద్ గారు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# జగిత్యాల జిల్లాలో 421 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- ఖరీఫ్ పంట ధాన్యం కొనుగోలుపై అవగాహనా సదస్సు
- రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోళ్లు జరగాలి
- రిజిస్టర్ల నిర్వహణ పక్కగా ఉండాలి
- గత రెండు సీజన్ లో రికార్డు స్థాయి లో కొనుగోలు -జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** గత రెండు సీజన్ లలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు జరిగిందని... ఈ సారి కూడా పక్కా ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు

## వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు

వానాకాలం( ఖరీఫ్) పంట కొనుగోలు కు సంబంధించి...సివిల్ సప్లై, డిఆర్డీఓ, మార్కెటింగ్, మార్కుఫెడ్, జిల్లా, మండల, గ్రామ స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు,గన్ని గోదాం ఇంచార్జి లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రసిడెంట్ లతో శుక్రవారం కలెక్టరెట్ లోని మీటింగ్ హల్ లో కలెక్టర్ బి. సత్యప్రసాద్ వరి ధాన్యం కొనుగోలు పై అవగాహన సదస్సు నిర్వహించారు.

## 7-8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం

ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వానాకాలం(ఖరీఫ్) 2025-26 సంవత్సరానికి సంబంధించి జిల్లా లో 3.15 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు అయ్యిందన్నారు. 7.50 నుండి 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకి వస్తుందని అంచనా వేసి అందుకు తగ్గ ఏర్పాట్లు చేశామన్నారు. ఇందుకుగాను వరికి కనీస మద్దతు ధర గ్రేడ్ 'ఎ'- వరిధాన్యానికి రూ. 2389 లు కాగా.. బోనస్ గా కింటల్ కి రూ. 500 లు చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే సాధారణ రకంకి రూ. 2369 ల మద్దతు ధర ఉందన్నారు.

## మొత్త 421 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

వరి ధాన్యం కొనుగోలు కోసం ఐకేపీ 137, పాక్స్ 283, మెప్మా 1,కేంద్రాలను, మొత్తం 421 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి కేంద్రం లో కొనుగోలుకి సంబంధించిన రిజిస్టర్ లు,తేమ యంత్రాలు,ప్యాడి క్లీనర్లు,వేయింగ్ యంత్రాలు,టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఏ రోజు వచ్చిన ధాన్యం అదే రోజు కొనుగోలు అవ్వాలని రైతులు వెయిటింగ్ చేసే పరిస్థితి ఉ ఒడకూడదన్నారు. ప్రతి కేంద్రం లో అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, అన్ని రిజిస్టర్ లు అప్ డేట్ గా ఉండే విధంగా మెయింటైన్ చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రదర్శించాలన్నారుఎంత ధాన్యం వచ్చింది, ఎంత కొనుగోలు చేసారు,తేమ శాతం ఎంత ఉంది,రైస్ మిల్ కు ఎంత ధాన్యం పంపించారు, ఎంత మంది రైతుల కు పేమెంట్ అయ్యింది మొదలగు వివరాలన్నీ ప్రతి కేంద్రం లో ఉండాలన్నారు.

## గన్నీ బ్యాగుల కొరత ఉండొద్దు

అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉ ఒడాలన్నారు. హమాలీ కొరత లేకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలి. ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని,కోనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులను నిర్వాహకులు కల్పించాలన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, తేమ శాతం చూసుకొని నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చేలా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఏ రోజుకారోజు కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసి రైతుల ఖాతాలో త్వరగా నగదు జమ అయ్యేల పర్యవేక్షణ జరగాలన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, డిఆర్డీవో రఘువరన్, డి ఎస్ వో జితేందర్ రెడ్డి, డిఎంవో సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ అరుణాచలేశ్వరుడి దర్శించుకున్న మరికల్ గ్రామస్తులు




**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 10 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ గ్రామస్తులు శుక్రవారం నాడు అరుణాచలేశ్వరుని దర్శించుకుని మొక్కును చెల్లించుకున్నారు. వేద పండితులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని వారు వివరించారు. శ్రీ అరుణాచలేశ్వరుని స్వామి వారి ఆశీర్వాదం పొందిన వారిలో మరికల్ గ్రామానికి చెందిన మరికల్ మాజీ సర్పంచ్ జి.జగదీష్, అడ్వకేట్ అయ్యప్ప, బసవరాజ్, పొగాకు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి దెబ్బతిన్న పంటలు

## దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి రైతులు ఆవేదన



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 10 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలం పాత పల్లి గ్రామంలో నిన్న రాత్రి అతి భారీ వర్షాలు కురవడంతో రైతుల పొలాలు వరి పత్తి పంటలు నేలమట్టం అయ్యాయి వరిసెలు గాలికి కిందపడి పోయాయి పత్తి వానకు రాలి మొలకలు వచ్చాయి మరి నారాయణపేట జిల్లా వ్యాప్తంగా కొట్టిన వానలు రైతులు చాలా నష్టపోతున్నారు ప్రభుత్వ అధికారులు స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు రైతు సంఘం జిల్లా నాయకులు జి కృష్ణయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వై రాజు వెంకటస్వామి వై నర్సింలు ఎం తిమ్మయ్య బి తిమ్మయ్య పీకే రాములు తిరుమలేశు నష్టపోయిన రైతులకు ప్రభుత్వము వెంటనే స్పందించి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము.

# స్మశానవాటిక కోసం హైకోర్టులో రిట్ పిటిషన్

## రావిచెట్టి శ్రీనివాస్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10 :** రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం దెబ్బడగుడా గ్రామానికి స్మశానవాటిక కేటాయించాలని గ్రామవాసి రావిచెట్టి శ్రీనివాస్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. గ్రామంలో అంత్యక్రియల కోసం ప్రత్యేక స్థలం లేకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ప్రజా ప్రయోజనార్థం స్మశానవాటిక తక్షణమే కేటాయించమని కోర్టును అభ్యర్థించారు

# ఎస్బిఐ బ్యాంక్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన పేట ఎమ్మెల్యే

## చిట్టెం పర్నికా రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 10 :** పేట జిల్లాలోని దామరగిద్ద మండలం మొగల్ మడ్క గ్రామంలో ఎస్బీఐ బ్యాంకు నూతన బ్రాంచ్ యొక్క సర్వీసెస్ ను ప్రారం భించిన ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. ప్రారంభించారు అనంతరం మహిళలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ బి ఐ సెవల్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకుని మహిళా సంఘాల్ని మెరుగుపరుచుకోవాలని మహిళలకు సూచించారు అనంతరం నారాయణపేట పట్టణ సివిఆర్ భవన్ లో జరుగుతున్న దేశంలో జరుగుతున్న ఓట్ చోరీ కి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# గొలుసుకట్టు వ్యాపారం పేరుతో మోసం




- META FUND PRO కేసులో నిందితుల అరెస్ట్
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

**నేటి సాక్షి (పూరెల్ల బాపు)జగిత్యాల టౌన్ :**(అక్టోబర్ 10):నిందితుల వివరాలు:A-1. కస్తూరి రాకేష్ కుమార్ (ఫోటో గ్రాఫర్) s/o మోహన్, age. 50ఎతీం, r/o జగిత్యాల టౌన్. A-1-2. సింగిరెడ్డి తిరుపతి రెడ్డి s/o ఎల్లారెడ్డి, వయస్సు:49 సం.లు, r/o కొడిమ్యాల గ్రామం. A-1-3. వీరబత్తిని రాజు s/o గంగాధర్, వయస్సు:45 సం.లు, r/o కొడిమ్యాల గ్రామం. BRIEF:- నిందితులు META FUND PRO అనే APP ను క్రేయేట్ చేసి ఒక లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే మూడు లక్షల రూపాయలు వస్తాయని, అదేవిదంగా ఎక్కువ మందిని జాయిన్ చేపిస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు మరియు విధేశీ యాత్రలు ఉచితంగా చేయవచ్చు అని గొలుసుకట్టు వ్యాపారం పేరుతో జగిత్యాలకు చెందిన ఫోటో గ్రాఫర్ కస్తూరి రాకేష్ కుమార్ అమాయక ప్రజల నుండి డబ్బులు వసూల్ చేసినారు. ఇట్టి డబ్బులను క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి పెద్ద మొత్తం లో లాబాలను ఆశించవచ్చు అని A-1 కస్తూరి రాకేష్ కుమార్ కొడిమ్యాలకు చెందిన A-2 సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, A-3 . వీరబత్తిని రాజు లతో కలిసి మూకుమ్మడిగా కొడిమ్యాలకు చేంధిన ముగ్గురు వద్ద నుండి సుమారు 20 లక్షల రూపాయలు వసూలు చేసి వారికి మూడింతల లాభం వస్తుందని మరియు గోవా, సింగపూర్, దుబాయ్ వంటి దేశాలకు ఉచితంగా టూర్ పంపిస్తామని ఆశ చూపి ఎటువంటి డబ్బులు వారికి ఇవ్వకుండ మోసం చేసినారు మరియు META FUND PRO అనే app ని కూడ క్లోజ్ చేయగా, పెట్టుబడి పెట్టిన అనేక మంది బాధితులు నష్టపోయినారు. ఇందుకు గాను కొడిమ్యాల కు చెందిన బాధితురాలు పిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు 318(4), 316(2), r/w 3(5) BNS, Sec 5 of Telangana Protection of Depositors of Financial Establishments Act-1999 and Sec 3 & 4 of the Prize Chits & Money Circulation Schemes (Banning) Act-1978 కేసు నమోదు చేసి A-2 . తిరుపతిరెడ్డి మరియు A-3 . రాజు లను తేదీ 08-10-2025 రోజున అరెస్ట్ చేసి కోర్ట్ కు పంపించనైనది, ఇన్వెస్టిగేషన్ లో భాగంగా A-1 . రాకేష్ కుమార్ ను ఈరోజు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. A-1 రాకేష్ కుమార్ ను అరెస్ట్ చేసే సమయం లో ఈ క్రింద తెలిపిన వస్తువులను సీజ్ చేసినారు. 01. Toshiba Lap top 02. 01 lack rupees net cash 03.Bank account Passbooks, ATM cards and Credit cards కావున ప్రజలేవరు గొలుసు కట్టు వ్యాపారం పేరుతో క్రిప్టో కరెన్సీ లో ఇన్వెస్ట్ చేసి అధిక మొత్తంలో లాబాలను అందిస్తామని మరియు విదేశీ టూర్లకు పంపిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచించారు. ఈ మీడియా సమావేశంలో డిఎస్పి రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, కోడిమ్యల ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

# ప్రధాన న్యాయమూర్తి పై దాడిని దళితుల పై దాడిగా భావిస్తున్నాం

- సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ గారి పై జరిగిన దాడినీ దేశ న్యాయ వ్యవస్థ తో పాటు భారత రాజ్యాంగం, పైన దళితులపై జరిగిన దాడిగా భావిస్తున్నాం.. ఎమ్మార్పీఎస్
- 13,న జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన.
- 17,న జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నిరసన ర్యాలీలు నిర్వహిస్తాం..



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) : అక్టోబర్ 10:**భారత అత్యున్నత న్యాయ వ్యవస్థ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ గారి పై జరిగిన దాడియత్నాని ఖండిస్తూ పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రం లోని మాదిగ సంఘ భవన్ లో ఎమ్మార్పీస్, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం, ఎమ్మార్పీఎస్, జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, హాజరై మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ గారిపై జరిగిన దాడియత్నాని ఖండిస్తూ ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ పై జరిగిన దాడిగా భావిస్తున్నాం, దేశంలో న్యాయాన్ని కాపాడే ప్రధాన న్యాయమూర్తి పై ఈ రకమైన దాడులకు పాల్పడితే, సామాన్యుల పరిస్థితి ఏమిటని అన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కావద్దని అన్నారు. దాడికి పాల్పడిన రాకేష్, కిషోర్, మరియు ఆయన వెనుక ఉన్న వారిపై లోతైన విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13, న సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు,17, న అన్ని మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టి,, ప్రదర్శన అనంతరం తహసీల్దార్ లకు వినతి పత్రం సమర్పిస్తాం అని అన్నారు. అలాగే ఈ నెల 22, న హైదరాబాద్. పెద్ద ఎత్తున భారీ నిరసన ర్యాలీ ప్రదర్శన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ,జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకినపల్లి సతీష్, జిల్లా జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు,నాయకులు నక్క సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్, నియోజకవర్గ కో ఇంచార్జి పోడేటి సునీల్, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి చిర్ర లక్ష్మణ్,కోల్లూరు సురేందర్ మల్యాల మండల ఇంచార్జి ముప్పరపు రామస్వామి, పెగడపల్లి మండల అధ్యక్షులు మొధంపల్లి అంజన్న,జగిత్యాల రూరల్ మండలం ఉపాధ్యక్షులు మరంపల్లి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డలకు సహకారం అందిస్తా

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి సాక్షి ఉప్పల్ అక్టోబర్ 10 :** ఉన్నత చదువులలో ప్రతిభ కనబరిచే గిరిజన విద్యార్థులకు అండగా ఉంటూ వారి కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.గ్రూప్ 1 పరీక్షలోఉత్తీర్ణత సాధించి డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ డి.ఎస్.పి గా ఎంపికైన దిరావత్ సబితని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ తో కలిసి నాగార్జున నగర్ లోని వారి నివాసంలో శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టి జనరంజకమైన పరిపాలన అందించాలని సబితకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, పాండాల శివకుమార్ గౌడ్, సారా వినోద్ ముదిరాజ్, శ్రీశైలం, ప్రసాద్ రెడ్డి, జై కృష్ణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల అలయ్ బలయ్ ని జయప్రదం చేయండి



- 5వ మాదిగల ఆత్మీయ కలయిక
- మహా ఎంఆర్పిఎస్ పిలుపు

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 10 :** తరతరాలుగా వెనుకబాటుతనానికి గురవుతున్నటువంటి మాదిగలు ఏకం కావాలని మాదిగ రిజర్వేషన్ ఫలితాలు అందరికీ దక్కాలని పలు ఉద్యమ సంఘాల నాయకులు అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ మాదిగల ఐక్యత, ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే "మాదిగల అలయ్ బలయ్" వేడుకలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని సామాజిక సమరసతను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. "మాదిగ సమాజ అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ వేడుకకు రావాలని, ఇది కేవలం సాంస్కృతిక వేడుక మాత్రమే కాక, సమాజ ఐక్యతకు ప్రతీక" అని పేర్కొన్నారు. ఈనెల 12వ తారీకు విఐపి ఫంక్షన్ హాల్ సూరారం విలేజ్ లో జరిగే ఐదవ మాదిగల ఆత్మీయ కలయిక మాదిగల అలైబలై కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్న, ప్రజా కవి మోహన్ బైరాగి, డప్పు రామస్వామి,జోగు వెంకట్, జుట్టు సాయిలు,వాసాల బాలరాజ్, సాయిరాజ్, నామ మోహన్, సాయి రాజ్, దళిత కాలకారుడు దుడ్డు రాహుల్,సాయి తదితరులుపల్గొనారు.

# భక్తుల పట్ల భక్తి భావంతో మెలగాలని సూచన

- టాక్ ఆఫ్ ది టౌన్ ఎడిటర్, హిందూ విలేకరుల సమితి రాష్ట్ర అధ్యక్షులు మునిరామ్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, అక్టోబర్ 10** :తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా శుక్రవారం మహతీ ఆడిటోరియంలో టిటిడి అధికారులు, జిల్లా ఎస్పీ సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో, అదనపు ఈవో, సివిఎస్వో, జిల్లా ఎస్పీ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతం కోసం అన్ని విభాగాలు చక్కగా చేశారని ,అదే విధంగా మీడియా పోషించిన కీలక పాత్రను అధికారులు ప్రశంసించారు.ఏమైనా సలహా సూచనలు ఇవ్వాలని కోరగా ఈ సందర్భంగా టాక్ ఆఫ్ ది టౌన్ పత్రిక ఎడిటర్ మరియు హిందూ విలేకరుల సమితి రాష్ట్ర అధ్యక్షులు మునిరామ్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి బ్రహ్మోత్సవాలలో సాధారణ భక్తుల పట్ల విజిలెన్స్ సిబ్బంది మర్యాదగా, భక్తి భావంతో వ్యవహరించాలి. తిరుమలలోనే కాక, గతంలో తిరుచానూరులో తమిళ భక్తుల పట్ల అసభ్య ప్రవర్తన జరిగిన ఉదంతం మళ్లీ పునరావృతం కాకుండా చూడాలి" అని సూచించారు. దీనిపై టిటిడి ఈవో స్పందిస్తూ, రాబోయే అమ్మవారి బ్రహ్మోత్సవాలలో అలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకుంటామని, తిరుమల బ్రహ్మోత్సవాల మాదిరిగా అభినందనీయంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తిరుచానూరు అమ్మవారి భక్తుడు, టాక్ ఆఫ్ ది టౌన్ ఎడిటర్ మునిరామ్ రెడ్డిని పలువురు అభినందించారు.

# యువతిని బెదిరించి రూ. 5 లక్షలు డిమాండ్



- ఆ ఫోటోలు వైరల్ చేస్తా' యువతిని బెదిరించి రూ. 5 లక్షలు డిమాండ్..
- చందుర్తి షీ టీమ్స్, పోలీసుల సమన్వయంతో కేసు ఛేదన..
- ఇన్‌స్టాగ్రామ్ ఫేక్ ఐడీ సృష్టించి బ్లాక్‌మెయిల్.. నిందితుడి అరెస్ట్,రిమాండ్ కు తరలింపు!...

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** యువతి వ్యక్తిగత ఫోటోలను అడ్డుపెట్టుకుని డబ్బులు డిమాండ్ చేస్తూ బెదిరింపులకు పాల్పడిన యువకుడిని చందుర్తి పోలీసులు, షీ టీమ్ సమన్వయంతో అరెస్ట్ చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడిని చాకచక్యంగా పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చందుర్తి మండలానికి చెందిన ఓ యు-వతి వ్యక్తిగత ఫోటోలను అనంతపల్లి గ్రామానికి చెందిన సలేంద్ర వేణు (31, యాదవ్), తన స్నేహితుడైన పోలే ప్రశాంత్ (29, కుర్మ) వద్ద నుండి తీసుకున్నాడు. ఈ ఫోటోలను ఉపయోగించి నిందితుడు వేణు ఇన్‌స్టాగ్రామ్‌లో ఫేక్ ఐడీ సృష్టించాడు. ఆ ఫేక్ ఐడీ ద్వారా బాధితురాలికి మెసేజ్‌లు పంపి, వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బెదిరిస్తూ ఆమె నుండి ఏకంగా రూ. 5 లక్షలు డిమాండ్ చేశాడు. ఈ విషయంపై ఆ యువతి షీ టీమ్స్‌ను, చందుర్తి పోలీసులను సంప్రదించింది. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో వేణును గుర్తించి శుక్రవారం మధ్యాహ్నం పట్టుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా సీఐ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. యువతులు తమ వ్యక్తిగత ఫోటోలను ఎవరికీ ఇవ్వవద్దని, సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సీఐ వెంకటేశ్వర్లు వెంట ఎస్సై రమేష్, చందుర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయ దుర్గ సేవా సమితి అమ్మవారి ఆశీస్సులతో



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ )** :జగిత్యాల జిల్లా గొల్లపల్లి అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అన్ని శుక్రవారం విజయదుర్గ అమ్మవారి భక్తులు కోరిన కోరికలను తీరాయి అని భక్తులు నమ్మకంతో ప్రత్యేక పూజలు అందుకున్న అమ్మవారిని,చుట్టు పక్కల గ్రామాల నుండి వచ్చి భారీ సంఖ్యలో వచ్చి ఈ సంవత్సరం విజయ దుర్గ అమ్మవారిని దర్శించుకున్నారని శుక్రవారం విజయ దుర్గ సేవాసమితి గొల్లపల్లి వారుఒ ప్రకటన లో తెలిపారు. ఇకముందు కూడా గొల్లపల్లి మండల ప్రజలకు అన్ని రంగాల్లో విజయం సాధించాలని విజయదుర్గ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు.

# బోధ నేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం-ఫ్యాప్టో



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** బోధ నేతల కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు మండల ఫ్యాప్టో నాయకుడు లింగమూర్తి అన్నారు బోధనేతర పనులకు స్వస్తి పలుకుతామంటూ శుక్రవారం వారు స్థానిక ఎంఈఓ కు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన పథకం నకు సంబంధించిన పనులు మాత్రమే ఉపాధ్యాయులు చేపడుతారన్నారు మూల్యాంకనానికి సంబంధించిన పరీక్షల నిర్వహణకు తప్ప ఏ ఇతర బోధనేతర పనులకు తాము స్వస్తి పలుకుతున్నట్లు వివరించారు అవసరమైన గూగుల్ సీట్లు నింపడం విద్యా శక్తి జీఎస్టీ 2.0 లాంటి సీజనల్ ప్రచార కార్యక్రమాలను చేపట్టబోమని తెలియజేశారు అనంతరం ఎంఈఓ కు వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో మండల టాప్ టు నాయకులు జగన్మోహన్ రెడ్డి సుధాకర్ నాయుడు మునిరాజా బాబు రమేష్ నాగరత్నమ్మ సుమిత్ర మోహన్ శివ శంకర్ రెడ్డి రాధాకృష్ణ రమణప్ప హరినాథ్ రమేష్ అర్జున్ నాయక్ రాజేష్ మనోహర్ రాణి శంకర్ నాయక్ లక్ష్మీపతి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

# అవగాహన లేని సీఎం?

## రిజర్వేషన్లపై హైకోర్టు స్టే-రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:** రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి తెలిపినట్లు,రిజర్వేషన్లలో 50 శాతం కంటే ఎక్కువ కాకుండా ఎన్నికలు నిర్వహించాల్సిందిగా ఉన్నప్పటికీ,సీఎం రేవంత్ రెడ్డి దీనిపై అవగాహన లేకుండా చెప్పడం వల్ల న్యాయస్థానాలు కర్రు కాల్చి వాత పెట్టడం జరుగుతోందని అన్నారు.అంతేకాక, గ్రామాల్లో పరిపాలన కుంటుబట్టి పోయినందున, ఇకనైనా స్థానిక సంస్థల ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూడడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతగా ఉందని నరేందర్ రెడ్డి తెలిపారు.

# ఓటు చోరీ వ్యతిరేక సంతకాల సేకరణ



**నేటి సాక్షిప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10 :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో టియుఎఫ్ఐడిసి చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఓటు చోరీకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.మాజీ జెడ్పి చైర్ పర్సన్ డా.తీగల అనితారెడ్డి మాట్లాడుతూ:-ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీకి అనుబంధ సంస్థగా పనిచేస్తోందని విమర్శించారు.రాహుల్ గాంధీకి చెందిన ఓటు చోరీ కేసులో అన్ని ఆధారాలు చూపించినప్పటికీ ఈసీ నుండి ఎలాంటి స్పందనలేదని తెలిపారు. కార్యక్రమంలో గాయత్రి నగర్ మాజీ కార్పొరేటర్ కవితబాల్ రెడ్డి,మీర్పేట్ మహిళ అధ్యక్షురాలు సుగుణ రెడ్డి,పద్మశ్రీ,అరుణ పద్మా రెడ్డి,సురేందర్,సంతోష్ కుమార్,పల్లె పాండు,రాజేందర్,సుధాకర్,వీరన్న,సురేష్,యాదిరెడ్డి,పైల శేఖర్ రెడ్డి,పరుశురాం,సోషల్ మీడియా బావోజు సిద్దేశ్వర చారి,సుభాష్ రెడ్డి మరియు ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## సర్వాయ్ పాపన్న స్ఫూర్తి ఆదర్శనీయం: కేఎల్ఆర్

**బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టడమే కాంగ్రెస్ లక్ష్యం.**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ... బహుజనుల ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మహేశ్వరం మండలం అమీర్ పేటలో ఓటచోరీ పై సంతకాల సేకరణలో భాగంగా తెలుగు చక్రవర్తి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలని భూస్వాములు, జాగీర్ దార్లను ఎదిరించిన యోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. తెలంగాణ పౌరుషాన్ని మొఘల్ సామ్రాజ్యానికి చూపి... గోల్కొండ కోటపై విజయపతాకం ఎగరేసిన సామ్రాట్ సర్దార్ జీ అన్నారు. ఆయన స్ఫూర్తితోనే బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి 42శాతం రిజర్వేషన్లు కల్పించారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో తాత్కాలికంగా ఎన్నికలు వాయిదా పడ్డా... పార్టీపరంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఇచ్చిన రిజర్వేషన్లలో వెనక్కి తగ్గబోమని కిచ్చెన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కొప్పుల పరామర్శ



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** మండలంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పర్యటించి వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ముందుగా రాజరాంపల్లి గ్రామానికి చెందిన మెరుగు జంపయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మారేడుపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు బింగి సతీష్ విద్యుత్ తీగ తగిలి మృతి చెందగా వారి చిత్ర పటానికి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఓదార్పు అందించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని, ప్రభుత్వం నుండి ప్రమాద భీమా తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను చారవాణి ద్వారా కోరారు. తిరుగు ప్రయాణంలో రాజరాంపల్లి లోని ఓ టీ స్టాల్ వద్ద అగి నాయకులతో కలిసి టీ త్రాగుతూ తాజా రాజకీయ పరిణామాల గూర్చి ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహచలం జగన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు గాజుల మల్లేశం, మాజీ సర్పంచ్ మారం జలేంధర్ రెడ్డి, గంధం లక్ష్మీనారాయణ, మెతుకు స్వామి, దుర్గం తిరుపతి, చొప్పదండి బుచ్చిలింగయ్య, ఉద్యమకారుడు పడిదం వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము సంజీవ్, గాధం బాస్కర్, ఉప్పు రాజయ్య, నాయకులు మెరుగు జానీ, ముక్తి చందు, చింతల తిరుపతి, గౌరి చిరంజీవి, దేవి నరేష్, మ్యాకల రాజేశం, గంధం రవి, బుచ్చిరెడ్డి, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లిలో అక్రమ ఇసుక నిల్వలపై కేసు నమోదు

**బెజ్జంకి పోలీసుల దర్యాప్తు ప్రారంభం**



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండలంలోని తోటపల్లి గ్రామ పరిధిలో అక్రమంగా ఇసుక నిల్వలు చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం పోలీసులు అక్కడ తనిఖీలు నిర్వహించగా, అనుమతి లేకుండా నిల్వ ఉంచిన ఇసుక డంపులు గుర్తించారు. ఈ నేపథ్యంలో సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని బెజ్జంకి ఎస్సై బి. సౌజన్య తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక నిల్వలు లేదా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై బి. సౌజన్య పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల మీద సవతి తల్లి ప్రేమ

- **ధన్వాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జుట్ల సత్యనారాయణ గౌడ్.**



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 10:** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల విషయంలో జీ.వో.నెం 9 ను శాస్త్రీయ పద్ధతిలో కాకుండా తమకు ఇష్టం వచ్చినట్టుగా వ్యవహారించడం వారి పార్టీ అనాలోచిత వల్లే హైకోర్టు స్టే ఇవ్వాల్సి వచ్చిందని ధన్వాడ బీఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల మీద సవతి తల్లి ప్రేమ చూయిస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ ధన్వాడ మండల సీనియర్ నాయకులు జుట్ల సత్యనారాయణ గౌడ్ మండిపడ్డారు. శుక్రవారం ధన్వాడ మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజంగా బీసీల మీద కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఉంటే రేవంత్ రెడ్డి గారికి దమ్ముంటే బీసీని ముఖ్యమంత్రి చేయాలి. బీసీ రిజర్వేషన్లు బీజేపీ %డ% కాంగ్రెస్ పార్టీలు కలిసి ఆడుతున్న నాటకమని, కేవలం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు,రైతు వ్యతిరేకత, ప్రజా వ్యతిరేకత నుంచి తెలంగాణ ప్రజల దృష్టిని మరల్చడానికే ఈ బీసీ రిజర్వేషన్ల డ్రామా అని బీసీ నాయకులు కాంగ్రెస్ బీజేపీలపై ధ్వజమెత్తారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని బీసీలను మోసం చేయాలని చూస్తే బీసీలతో ఆడుకుంటే బీసిలంత కలిసి కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వడ్ల శాంతి కుమార్, జనరల్ సెక్రటరీ కె.చంద్రశేఖర్,పార్టీ సీనియర్ నాయకులు ,టీ.శ్రీనివాస్ గౌడ్, ఫారెస్ట్ శ్రీనివాస్ గౌడ్,గండి రాజు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరులో బీసీ జాగృతి సేన రాస్తారోకో



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 10:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు . కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వల్ల చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్ల సాధనకై పోరాడలేదని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పతనానికి బీసీలు మూ కుమ్మడిగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు బీసీలు మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలి. బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 60% పైగా ఉన్న బీసీ జనాభాకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే జనాబా దామాషా నిష్పత్తిన లేకున్నా అంగీకరించామని, రాష్ట్ర ప్రభుత్వం చె ల్లని జీవో తెచ్చి బీసీలను రాజకీయంగా అణచి చేసిందని మండిపడ్డారు. పార్టీలు వేరైనా బీసీలను రాజకీయంగా విద్యా ఉద్యోగ ఉపాధి పరంగా అణచి వేయడంలో వారి ఎజెండా ఒకటేనని అగ్రకుల నాయకుల ఆగడాలను అడ్డుకోవడానికి గ్రామస్థాయి నుంచి బీసీ శ్రేణులు సిద్ధం కావాలని , వార్డ్ మెంబర్ నుంచి పార్లమెంట్ మెంబర్ వరకు చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్లు సాధించేవరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కోర్టులో పిటిషన్ వేసిన మాధవరెడ్డిని అతని గ్రామంలోని బీసీలందరూ గ్రామ బహిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సుతారం ఇష్టం లేకపోవడం వల్ల నిన్న కోర్టులో స్టే వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకుడు భీమ్సే భీమ్ సే న్ ముదిరాజ్, నెల్లి రాములు, వంచర్ల గోపాల్, మోమిన్ పూర్ బసప్ప, బీజేపీ నాయకులు శంకర్, నరసింహ, వెంకటప్ప తలారి సాయిలు,, రఘు, జి.శ్రీనివాస్, రవి, అంజి, నరసింహులు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత చీఫ్ జస్టిస్‌పై దాడి తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్

- **దళిత చీఫ్ జస్టిస్‌పై దాడి తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ**
- **అక్టోబర్ 13: చలో కలెక్టరేట్ - నల్లజెండా నిరసన,**
- **అక్టోబర్ 17: మండలాల వారీగా ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి,**
- **అక్టోబర్ 22: చలో హైదరాబాద్ - భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వివరించారు**



**నేటి సాక్షి ప్రతినిధి శంషాబాద్ అక్టోబర్ 10:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లో,భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయవ్యవస్థ,రాజ్యాంగ స్ఫూర్తి,ప్రజాస్వామ్య విలువలపై దాడి చేసినట్టేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ తీవ్రంగా ఖండించారు. శంషాబాద్‌లోని సిద్ధంకి డా.బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల రంగారెడ్డి జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అధ్యక్షత వహించగా,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ:-సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న సమయంలో చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి మీద లాయర్ రాకేష్ కిషోర్ చేసిన దాడి దేశ ప్రజాస్వామ్యానికి మచ్చ అని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడటానికి సుప్రీంకోర్టు ఈ ఘటనను స-ుమోటోగా తీసుకొని, దాడికి పాల్పడిన అడ్వకేట్‌ను తక్షణమే అరెస్ట్ చేసి, దాడి వెనుకున్న శక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఒక దళితుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నది ఓర్వలేని ఆధిపత్య శక్తులు ఈ దాడికి పాల్పడ్డాయి. ఇది కేవలం వ్యక్తిపై కాకుండా దళిత ఆత్మగౌరవంపై దాడి అని మండిపడ్డారు. దాడి చేసిన లాయర్ రాకేష్ కిషోర్‌పై శాఖపరమైన చర్యలకే పరిమితం కాకుండా అతని బార్ కౌన్సిల్ సభ్యత్వాన్ని రద్దు చేసి చట్టప్రకారం కఠిన శిక్షలు విధించాలని ఆయన కోరారు. చీఫ్ జస్టిస్‌పై జరిగిన దాడికి నిరసనగా,గౌర్ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా 10 రోజుల పాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా. సనాతన ధర్మం పేరుతో మత ద్వేషాన్ని పెంచుతూ, వీధుల్లో ఉన్నంతగా సుప్రీంకోర్టులోనూ దాడి చేయడం అత్యంత హేయం. రాజ్యాంగం,న్యాయవ్యవస్థను కాపాడటానికి మేము నిరంతరం పోరాటం చేస్తాం అని రాగళ్ల ఉపేందర్ మాదిగ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసారం శంకరరావు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ,ఎం ఎస్ పి మండల ఇంచార్జి కొత్తూరు రమేష్ మాదిగ,మున్సిపాలిటీ అధ్యక్షులు చిన్నగండు భాస్కర్ మాదిగ,అలాగే రత్నం మాదిగ,బక్కని రవి మాదిగ, ఐత రమేష్ మాదిగ,కడిగల్ల ప్రవీణ్ మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జల్ పల్లిలో మున్సిపల్ విభాగాల పనితీరుపై సమీక్ష




**బీ.వెంకట్రామ్, కమిషనర్, జల్ పల్లి మున్సిపాలిటీ**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం తేదీ 10.10.2025, శుక్రవారం నాడు జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ జి. వెంకటనారాయణ అధ్యక్షతన జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ విభాగాల పనితీరుపై సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, సానిటేషన్, అకౌంట్స్,పర్యావరణం,ఎం.ఈ.ఎం.పి. ఎం.ఏ మరియు టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరు పరిశీలించబడింది. ప్రతి విభాగం సమర్థవంతంగా పనిచేయాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ సూచించారు. పన్నుల వసూళ్లు, రహదారుల మరమ్మతులు, శుభ్రత కార్యక్రమాలు, ఖర్చుల స్పష్టత,మొక్కల సంరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశానికి కమిషనర్ బీ.వెంకట్రామ్, డిప్యూటీ ఈఈ ఇష్రత్ ఆయేషా తాన్వీర్,రెవెన్యూ ఆఫీసర్ జ్యోతి, మేనేజర్లు ఎస్.ఎం.అర్షద్ అహ్మద్,వినయ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ మొయిన్ బాబా,అకౌంటెంట్లు అబ్దుల్ హకీమ్,మహేష్, టీఎంసీ ఇన్‌చార్జ్ శివకుమార్, వార్డు అధికారులు మరియు సిబ్బంది హాజరయ్యారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శనివారం
10 అక్టోబర్ 2025




# కోరుట్ల శివారులో..రెండు ఘోర రోడ్డుప్రమాదాలు.!

- 'టీ' తాగేందుకు వెళ్లిన 7 గురుకి యాక్సిడెంట్
- 'నిద్రమత్తు'లో కారు-టాటా ఏస్ ఢీకొని 4 గురికి తీవ్రగాయాలు
- 200 మీటర్ల దూరంలో రెండు ప్రమాదాలు
- ఇద్దరి పరిస్థితి విషమం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** అర్ధరాత్రి కోరుట్ల శివారులో ఉన్న దాబా హెూటల్లో 'టీ' తాగడానికి వెళ్లిన యువకులు రోడ్డు ప్రమాదానికి గురై – ఏడుగురు తీవ్రగాయాలపాలయ్యారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.యాక్సిడెంట్ సమాచారం అందుకున్న కోరుట్ల ఎస్ఐ చిరంజీవి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇది జరిగిన 3 గంటల వ్యవధిలో..200 మీటర్ల దూరంలో మరో రోడ్డు ప్రమాదం జరిగింది. 'నిద్రమత్తు'లో ఉన్న 'టాటా–ఏస్ వాహనం – కారు' ఢీ కొనడంతో యాక్సెడెంటైంది. ఇందులో నలుగురు గాయాలపాలయ్యారు.ఈ ఘటనలు విషాదం నింపాయి.





### నైట్ టైం 'టీ'తాగేందుకు వెళ్లి..

నైట్ టైంలో..ఊరవతలికి 'టీ' తాగడానికి వెళ్లిన ఏడు మంది యువకుల సరదా ప్రయాణం క్షణాల్లో విషాదంగా మారింది. 'కోరుట్ల–మెట్ పల్లి' మధ్య మారుతి నగర్ సమీపంలో జరిగిన భయానక రోడ్డు ప్రమాదంలో ఏడుగురు యువకులు గాయపడగా, వారిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని కోరుట్ల ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

### చెట్టును ఢీకొన్న షిఫ్ట్ డిజైర్ కార్

కోరుట్ల ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, కోరుట్ల పట్టణంలోని డాగ్ బంగ్లా..బిలాల్ పుర..సర్వర్ నగర్ ప్రాంతాలకి చెందిన యువకులు 'ఈద్గా మస్జిద్' వద్ద పరిశుభ్రత పనులు పూర్తి చేసుకొని టీ తాగడానికి బయలుదేరారు. TS 05 EJ 4214 నెంబర్ గల మారుతి షిఫ్ట్ డిజైర్ కారులో మెట్ పల్లి వైపు వెళ్తుండగా, మారుతి నగర్ సమీపంలో వాహనం అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ఢీకొన్న శబ్దం విన్న స్థానికులు పరుగున చేరుకుని, వాహనంలో ఇరుక్కున్న యువకులను బయటకు తీసి మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### ఇద్దరిని కరీంనగర్‌కు తరలింపు

వారిలో తీవ్ర గాయాలపాలైన మౌలానా ఆమెర్ (బెండపల్లి), ఆవేస్ (డాగ్ బంగ్లా) లను మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. మిగతా ఐదుగురు.. ఫయాజ్ (డాగ్ బంగ్లా), సైఫ్ (సర్వర్ నగర్), సమీర్ (డాగ్ బంగ్లా), ఫుర్ ఖాన్ (డాగ్ బంగ్లా), కైఫ్ (బెండపల్లి) కు కూడా గాయాలైనట్లు సమాచారం.

### కోరుట్ల పట్టణంలో విషాద ఛాయలు

ప్రమాదం వార్త తెలిసిన వెంటనే కోరుట్ల, మెట్ పల్లి పట్టణ ప్రజలు, నాయకులు, యువకులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కోరుట్ల ఎస్ఐ చిరంజీవి నైట్ పెట్రోలింగ్ ఉన్న టైంలో సమాచారం అందడంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని..తన పరిధి కాదని..మెట్ పల్లి 'బ్లూకోల్ట్' పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన వారు వచ్చి గాయపడిన వారిని అంబులెన్స్‌లలో ఆసుపత్రులకు తరలించారు.రాత్రి సమయంలో జరిగిన ఈ ప్రమాదం కోరుట్ల పట్టణ ప్రజలను విషాదంలో ముంచేసింది.ఫిర్యాదుదారులెవరూ పోలీసులకు పిటిషన్లు ఇవ్వకపోవడంతో ప్రస్తుతం కేసు నమోదు నమోదు కాలేదని కోరుట్ల ఎస్ఐ చిరంజీవి.. మెట్ పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ లు తెలిపారు.

# ఆరోగ్యకరమైన పాల ఉత్పత్తి ప్రభుత్వ లక్ష్యం



### డాక్టర్.భాస్కర్

**నేటి సాక్షి :పాములపాడు తుమ్మలూరు అక్టోబర్ 10 :** పాడి రైతుల ఆదాయం రెండింతలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం: సర్పంచ్ ప్రసాద్ ఈ రోజు రాష్ట్రీయ గోకుల మిషన్ పథకంలో భాగంగా తుమ్మలూరు గ్రామం పాములపాడు మండలంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చిత్స శిబిరం నిర్వహించడమైనది. 50 మంది రైతులకు చెందిన 9 ఆవులు 47 గేదెలు పరీక్షించడమైనది. 70 దూడలకు నట్టల నివారణ మందులు త్రాపడం జరిగింది.37 సాధారణ కేసులకు చికిత్స అందించడమైనది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రసాద్ , ఎంపీటీసీ మరియు నాయకులు వెంకటేశ్వర రెడ్డి , సత్తిరెడ్డి %ఊ% రైతు సోదరులు పాల్గొన్నారు.పెయ్యదూడలు మాత్రం పొందేందుకు సెక్స్ సార్టెడ్ సెమెన్ , కోళ్లకు ప్రతి గురువారం కొక్కెర తెగులు వ్యాధి నిరోధక టీకాలు , జూనోటిక్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. నట్టల నివారణ,వ్యాక్సినేషన్ ప్రాముఖ్యత ,మినీ గోకులాలు, ఉపాధి హామీ పథకం ద్వారా , పశు గ్రాస పెంపకం,కే సి సి లోన్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ .రవి శంకర్ , డాక్టర్ .సాయిలీల డాక్టర్ .అశోక్ పశువులను పరీక్షించడం చేసి చికిత్స అందించారు. వెటర్నరీ అసిస్టెంట్ శ్వేత, ఏ హెచ్ ఏ లు కవిత ,తిరుమలేష్, ప్రసన్న ,చాందిని,శ్వేత, పూజిత పాల్గొన్నారు. గోపాల మిత్ర లు మున్వర్ భాష, భాస్కర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అవార్డులు, డాక్టరేట్ ల పేర్లతో మోసాలు చేస్తున్న వారిని నమ్మొద్దు

### డా.మునీర్ అహ్మద్ షరీఫ్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** అవార్డులు, డాక్టరేట్ ల పేర్లతో మోసాలు చేస్తున్న వారిని నమ్మొద్దని జనయేత్రీ ఫౌండేషన్ చైర్మన్, డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. అవార్డులు, డాక్టరేట్ ల పేర్లతో మోసాలు చేస్తున్న నేపథ్యంలలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవా కార్యక్రమాలు అనేవి మనం చేసే సేవను బట్టి మనం చేసే కార్యక్రమాలను బట్టి మనం ఎక్కడ ఉన్నా, ఏ స్థాయిలో ఉన్న మనల్ని వెతుక్కుంటూ డాక్టరేట్లు, పదవులు, అవార్డులు,శీల్డ్ ల తో, శాలువాలతో మనలను సత్కరిస్తారని అన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా... సహాయం చేసే చేతులు మిన్న అంటు, ఎదుటి వారు కష్టాల్లో ఉన్నప్పుడు, ప్రమాదంలో ఉన్నప్పుడు సాయం చేయాలంటే గొప్ప మనసు ఒడాలని, కానీ కొన్ని ఫౌండేషన్ల వారు వారి సౌలభ్యం కోసం, వారి అవసరాల కోసం, ఫౌండేషన్ పేర్ల తో పబ్బం గడుపుతూ చిన్న, పేద, మధ్య, ధనికుల వారిని ఆసరాగా,ఎరగా వేసి మీకు నంది అవార్డులు, డాక్టరేట్లు, బెస్ట్ అవార్డులు పేర్లతో మా ఫౌండేషన్ ద్వారా మిమ్మల్ని సెలెక్ట్ చేస్తాము అంటూ డొనేషన్ల పేర్లతో వారి ఇష్టానుసారంగా రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, డబ్బులు వసూలు చేస్తున్నారని, మరి నీచంగా రూ.10 వేలకు కూడా డాక్టరేట్లు ఇచ్చినారని, అసలు స్వచ్ఛందంగా సేవలు చేస్తూ ఎన్నో మన్నలను పొందుతూ, అవార్డులు పొందే వారికి ఈ రకంగా కొన్ని ఫౌండేషన్ ల వారు చేస్తున్నటువంటి దుర్మార్గమైన చర్యకు నిజాయితీగా సేవ చేసే వారికి తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుంని, కొన్ని ఫౌండేషన్ ల వారు ఆసక్తి గలవారు మీకు అవార్డులు కైవసం కావాలి అంటే తమ పూర్తి బయోడేటా తో, మీ వివరాలు ఓన్లీ వాట్సప్ ద్వారా పంపాలని కోరుతూ, రిజిస్ట్రేషన్ ఫీజు కి కొంత మొత్తంలో డబ్బు ఖర్చవుతుందని చెబుతూ, ఇలాంటి దుర్మార్గమైనటు వంటి చర్యలకు పాల్పడుతున్నారని,. కావున మనం చేసే సేవ మనల్ని అందలం ఎక్కిస్తుందని, మనం చేసే సేవ పదిమందికి ఉపయోగపడేలా ఉండాలని, సేవను బట్టి మనకు సత్కారాలు, అభినందనలు, ఉన్నత పదవులు మన దగ్గరి కే వస్తాయని, మోసాలు చేసే ఫౌండేషన్ల ను నమ్మవద్దని,ఇలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో కోరారు.



# మత విద్వేషంలో భాగమే సిజేఐ గవాయ్‌పై దాడి

- జవహర్‌నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు

**నేటి సాక్షి ప్రతినిది మహేశ్వరం అక్టోబర్ 10 :** దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సి.జె.ఐ. గవాయ్ పై అక్టోబర్ 6,2025న రాకేష్ కిశోర్ అనే వ్యక్తి చేసిన అవమానకరమైన దాడిని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు.ముస్లిం కమిటీ అధ్యక్షులు ఎం.డి.పాషామియా అన్నారు,మత విద్వేషంలో జరిగిన ఈ దుర్మార్గమైన,అప్రజాస్వామిక చర్యలను ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలి.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చట్టపరమైన చర్యలు తీసుకోవడం అవసరం.అక్టోబర్ 9న మేడ్చల్, కాప్ర, జవహర్ నగర్ పరిధిలోని చెన్నాపూర్–దేవేందర్ నగర్‌లో రాకేష్ కిశోర్ తన బూటును తీసి సిజేఐ గవాయ్ పై విసరిన ఘటనకు ముస్లిం కమిటీ సభ్యుడు మహ్మద్ శోహెల్ అధ్యక్షతన ఖండన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇష్టూనేత షేక్ షావలి,దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ పాల్గొన్నారు.వారు ఈ దాడిని దేశ అత్యున్నత రాజ్యాంగ,ప్రజాస్వామ్య విలువలపై జరిగిన ఘటనగా పేర్కొన్నారు.కమిటీ సభ్యులు తగిన చర్యలు తీసుకోవాలని,ఇలాంటి మూర్ఖుల పై కఠిన శిక్ష విధించాలని బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి టి.కాలేషా, సైయద్ మూబషీర్, ఏండి గౌస్, సలాఉద్దీన్, మోహిద్, జమాల్, అబ్జల్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.




# ఆధునిక గ్రామం గా మారానున్న ఎర్రగానిపల్లి

### p4 విజన్ 2047 కి శెట్టిపేట పంచాయితీ ఎర్రగానిపల్లి గ్రామం ఎంపిక..

### సీనియర్ టీడీపీ నాయకులు లక్ష్మణ రాజు (పతి రాజు)



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చౌడేపల్లి మండలం శెట్టిపేట పంచాయితీ ఎర్రగానిపల్లి గ్రామం నందు p4 విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మణ రాజు (పతి రాజు) ఆధ్వర్యంలో CVIP టీం పర్యటించడం జరిగింది. మొదటి విడత భాగంలో ఇళ్లకు కాంక్రిట్,ప్లాస్టింగ్ పూర్తిస్థాయిలో చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇదివరకు గ్రామం లో తాగు నీటి సదుపాయం,విద్యుత్ దీపాలు సదుపాయం కల్పించడం జరిగిందని,గ్రామం లో పేదల గృహాలు మద్యంతరంగా ఆగిపోయిన యానాది ఇళ్లకు దీపావళి రోజు నాటికి మూడు ఇళ్లకు సంబంధించిన గృహఉపయోగకర, నిత్యవసర వస్తువులు,ఇంటికి సంబంధించిన పూర్తి వసతులు కల్పించి గృహప్రవేశం నకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఇక రాబోయే రోజుల్లో ఇక్కడ ఉన్నటువంటి ఇండ్లకు మౌలికవసతుల లో భాగంగా రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు, మరుగుదొడ్లు వంటి వి కూడా సీనియర్ టిడిపి నాయకులు పతి రాజు, సుదర్శన్ రాజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి పరామర్శ



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండలంలోని గూడెం గ్రామానికి చెందిన నారెడ్డి సుదర్శన్ రెడ్డి తండ్రి నారెడ్డి నర్సింహా రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ శుక్రవారం రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ చింతలపెల్లి రవీందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ద్యావ శ్రీనివాస్ రెడ్డి,గూడెం మాజీ సర్పంచ్ మాంకాల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ,

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నేటి సాక్షి:నంద్యాల అక్టోబర్ 10 :** ఆర్థిక ఇబ్బంది ఉన్నా అనారోగ్యంతో భాధపడి ఆసుపత్రి లో చికిత్స తీసుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల బొమ్మలసత్రంలోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామానికి చెందిన గజ్జల నాగశేషులుకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 8.50 లక్షల చెక్కును భాధితుడికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనస్సున్న మారాజు అని, పేద రోగులకు ఆర్థిక ఇబ్బంది లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేస్తూ అండగా ఉంటున్నారని, భాధితులు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతులుగా ఉండాలని ఆమె కోరారు.

# రైతులను ఇబ్బందులు గురి చేస్తే కఠిన చర్యలు

- మద్దతు ధర చెల్లించాల్సిందే
- ఎమ్మెల్యే బిఎల్ఆర్



నేటిసాక్షి, మిర్యాలగూడ : ఖరీఫ్ పంటపై రైతులకు కచ్చితంగా మద్దతు ధర చెల్లించాల్సిందే అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారిని ఆదేశించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే ఖరీఫ్ పంట గతంలో కంటే ఎక్కువగా పెరగడంతో అధికంగా ధాన్యం దిగుబడి అయ్యే అవకాశం ఉండటంతో, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, వెంటనే కొనుగోలు చేయాలని,ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసిన వారిపై, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రైతులకు అండగా ఉండాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ రైస్ మిల్లర్ అసోసియేషన్ నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవత సెంటర్ల ను తనిఖీ చేసిన స్టేట్ అబ్జర్వర్ మల్లికార్జున్

పాఠశాల రికార్డులను పరిశీలన



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్టిజంతో బాధపడుతున్న వారికి ఉచిత విద్యను అందించేందుకు 125 సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు భవత సెంటర్ల స్టేట్ అబ్జర్వర్ మల్లికార్జున్ అన్నారు.కర్లపాలెం ఇందిరానగర్ లోని ప్రత్యేక అవసరాలు కలిగిన భవిత సెంటర్ ను సందర్శించారు.పిల్లల పురోగతిని పరిశీలించారు. రికార్డులను తనిఖీలు నిర్వహించి సంతృప్తిని వ్యక్తం చేశారు.పిల్లల హాజరు శాతంను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్ మాట్లాడుతూ కర్లపాలెం భవిత సెంటర్ లోని చిన్నారులు 67 మంది 6 వేలు చప్పున తల్లి అకౌంట్ లో నగదు జమ అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో సహిత విద్య జిల్లా సమన్వయకర్త జ్యోస్నా,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ,ఉపాధ్యాయులు నరాలశెట్టి లక్ష్మీ ప్రసన్న ,చందన,సుజాత తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా పోషణమాసం కార్యక్రమాలు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో "సెప్టెంబర్ -17 నుండి అక్టోబర్-16" వరకు పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా అర్బన్ సిడిపిఓ మమత ఆదేశాల ప్రకారం మండల పరిధిలోని శుక్రవారం ఆలగడప సెక్టార్ పరిధిలోని కొత్తగూడెం-1 అంగన్వాడి కేంద్రంల్లో షెడ్యూల్ లో భాగంగా సూపర్వైజర్ రాధిక ఆధ్వర్యంలో పోషణమాసం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరవైజర్ రాధిక మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్స్ మరియు ఆశ వర్కర్లు 0 నుండి 3 సంవత్సరాల లోపు వయసు ఉన్న పిల్లల గృహ సందర్శనలు చేయాలని, గర్భిణీ స్త్రీల గృహ సందర్శన చేసి, వారి ఇంట్లో ఉన్న పురుషులకి గర్భిణీ స్త్రీలకు ఎలాంటి సపోర్ట్ ఇవ్వాలో వివరించాలని తెలిపారు. అనంతరం కొత్తగూడెం పల్లె దవఖాన ఏంఎల్ హెచ్ పి. శిరీష మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకుని, రక్తహీనతకు గురికాకుండా నార్మల్ డెలివరీ అయ్యేలా ఉండాలని తెలిపారు. చుట్టూ ఉన్న పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత, తీసుకునే ఆహారం మరియు త్రాగునీరు శుభ్రంగా ఉన్నప్పుడే, మనిషి ఆరోగ్యంగా ఉంటారని తెలియచేశారు. కావున మన చుట్టూ ఉన్న పరిసరాలు మరియు వంట పాత్రలు తీసుకునే ఆహారము త్రాగే నీరు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పూలమ్మ, పద్మ, సోనీ, ఆయమ్మ యలమంద,ఆశ కార్యకర్తలు పద్మ, సునీత, గర్భిణీలు బాలింతలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిగా 15 ఏళ్ల రికార్డ్ ను సృష్టించిన చంద్రబాబు నాయుడు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ నాయకుడు చేజర్ల సతీష్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ముఖ్యమంత్రిగా 15 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవా ప్రస్థానం పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ నాయకుడు చేజర్ల సతీష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ చంద్రబాబు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక విజనరీ నాయకుడని, ఒక ప్రతిభావంతుడు శిల్పి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును ముందుగానే ఊహించి, ఆధునిక సాంకేతికతతో, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి విధానాలతో రాష్ట్రానికి దిశానిర్దేశం చేసిన గొప్ప నాయకుడు ఆయన. ఐటి రంగం ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపిన దార్శనికుడు, రైతుకు సాంకేతికతను చేరువ చేసిన సంస్కర్త, యువతకు అవకాశాల ద్వారాలు తెరిచిన మార్గదర్శి చంద్రబాబు అని అన్నారు.

# పీహెచ్సీ డాక్టర్ల పోరాటానికి అండగా ఏఐటీయూసీ



- ఎస్. వెంకటసుబ్బయ్య. రమేష్ బాబు
- జీవో నెంబర్ 99 రద్దు చేయాలి. డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య., రాష్ట్ర కార్యదర్శి.ఎం. రమేష్ బాబు.

**నేటి సాక్షి:విజయవాడ అక్టోబర్ 10 :** రాష్ట్రవ్యాప్తంగా గత ఆరు రోజుల నుండి విజయవాడ ధర్నా చౌక్ సెంటర్లో నిరాహార దీక్ష చేస్తున్న డాక్టర్ల ఉద్యమ పోరాటానికి ఏఐటియుసి ప్రత్యక్షంగా అండగా ఉంటుందని తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని డాక్టర్లకు ఆటంకంగా మారిన 99 జీవోను రద్దు చేయాలని ప్రమోషన్లు కల్పించాలని ట్రైబల్ ఏరియాలో పనిచేస్తున్న డాక్టర్లకు వేతనాలు పెంచాలని ఏఐటియుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్.వెంకట సుబ్బయ్య,,రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబులు డిమాండ్ చేశారు. శుక్రవారం ధర్నా చౌక్ లో జరుగుచున్న డాక్టర్ల పోరాటానికి మద్దతుగా వారు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక వైద్యశాల వైద్యులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ఆందోళన బాట పట్టారని ,రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆరు రోజులుగా ఆందోళన కొనసాగిస్తున్నప్పటికీ నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తూ వారి ఉద్యమాన్ని అణచివేసే రీతిలో నీరుగాడ్చే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం తగదన్నారు.. డాక్టర్లు ఆందోళన బాట పట్టడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వారితో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జీవో నెంబర్ 99 ని తక్షణమే రద్దు చేయాలని అనేక సంవత్సరాల నుండి పని చేస్తున్న వీరికి ప్రమోషన్లు లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని తక్షణమే ప్రమోషన్లు కల్పించి గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వీరికి అలవెన్స్ ఇవ్వాలన్నారు.. గిరిజన ఏరియాలో పనిచేస్తూ అనేక ఇబ్బందులకు గురవుతున్న వీరికి 50% వేతనాలు పెంచాలన్నారు.. ప్రమోషన్లు లేకపోవడం వల్ల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న రీతిలో వీరు ఉద్యోగాలు చేస్తున్నారని వీరి సమస్యలు ప్రభుత్వానికి పట్టవా అని వారు ప్రభుత్వాన్నీ హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్,మంత్రిగారు ఇద్దరు వీరి సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలని లేనిపక్షంలో ధర్నాచౌకు దద్దరిలే రీతిలో ఆందోళన తప్పదన్నారు.. అవసరం అయితే వైద్యాశాఖ మంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. వీరి పోరాటంలో ఏఐటియుసి ముందుండి పాల్గొంటు ఒదని సంపూర్ణ మద్దతుగా తెలుపుతుందని వారు పిలుపునిచ్చారు..

# ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎంపీ

డాక్టర్ బైరెడ్డి శబరి.



**నేటి సాక్షి: నంద్యాల అక్టోబర్ 10 :** ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని, అన్ని శాఖల అధికారులు కూడా తన ద్వారా వెళ్లే ప్రజల వినతులు పరిష్కారిస్తున్నారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.శుక్రవారం నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వీకరించారు. నందికొట్కూరు, పగిడ్యాల, పాములపాడు, పాణ్యం, ఆళ్లగడ్డ, నంద్యాల, గడివేముల, ఓర్వకల్లు, కల్లూరు తదితర మండలాల నుండి బాధితులు తమ సమస్యలు పరిష్కరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు అందజేశారు. కొన్ని వినతి పత్రాలకు సంబందిత మండల స్థాయి అధికారులు ఎంపీ ఫోన్ ద్వారా పరిష్కారం చూపారు. రైల్వే, నేషనల్ హైవే వద్ద ఉన్న రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఎంపీ బైరెడ్డి శబరి ఫోన్ చేసి ఆదేశించారు. రైతులను ఇబ్బంది పెట్టవద్దని సమస్య పరిష్కారం త్వరగా చూపాలని కోరారు. నంద్యాల పదవీ విరమణ ఉద్యోగులు తమకు కార్యాలయం నిర్మాణంకు సహకరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రం ఇవ్వగా ఎంపీ నిధులు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. కొందరి సమస్యలపై ఎంపీ ఆయా పోలీసు స్టేషన్లకు ఫోన్ చేసి పరిష్కారం చూపాలని కోరారు. కొన్ని సమస్యలు దశల వారిగా పరిష్కారం చూపుతామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, రైల్వే జోనల్ యూజర్స్ కన్సల్టేట్ కమిటీ మెంబర్ ఎ. వెంకటరంగయ్య, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, టీడీపీ నాయకులు కోడూరు సంజీవరెడ్డి, పోలూరు నాగేశ్వరరెడ్డి, సీమ కృష్ణ , గోరుకల్లు ఎరుకలయ్య, అయ్యాలూరు ప్రణవనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ హుండీ ఆదాయం రూ.4.36 లక్షలు



- సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారికొండపోచమ్మ హుండీ ఆదాయం రూ.4.36 లక్షలు

**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 10 :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయ హుండీని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. అమ్మవారికి భక్తులు వివిధ కనుకల రూపంలో హుండీ లో డబ్బులు వేసి ముడుపులు చెల్లించుకున్నారు. అమ్మవారికి తొంబై రోజులకు గాను రూ. 4.36 నగదు హుండీ ద్వారా ఆదాయం సమకురినట్లు దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ ఇన్ స్పెక్టర్ విజయలక్ష్మి, ఆలయ చైర్మన్ అనుగీత,ఈవో రవి కుమార్ లు తెలిపారు . అమ్మవారికి కానుకలు రూపంలో వచ్చిన ఆదాయంను అమ్మవారి ఆలయ ఖాతాలో జమ చెయనున్నట్లు తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయం వద్ద అన్ని వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజిత రమేశ్, డైరెక్టర్ చెక్కల నరేశ్, నర్సింలు, వెంకట్ రాంరెడ్డి, రాజు, జనార్ధన్ రెడ్డి, కిషన్, ఆగమల్లు, మాజీ చైర్మన్ లక్ష్మి నర్సింహా రెడ్డి,ఆలయ సిబ్బంది మహేందర్ రెడ్డి, కనకయ్య, హరిబాబు, సుధాకర్, చందు, చిన్నా, పూజారులు మల్లయ్య, లక్ష్మణ్, కొండయ్య, తిరుపతి, గోవర్ధన్ ఉన్నారు. ఆలయ హుండీని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. అమ్మవారికి భక్తులు వివిధ కనుకల రూపంలో హుండీ లో డబ్బులు వేసి ముడుపులు చెల్లించుకున్నారు. అమ్మవారికి తొంబై రోజులకు గాను రూ. 4.36 నగదు హుండీ ద్వారా ఆదాయం సమకురినట్లు దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ ఇన్ స్పెక్టర్ విజయలక్ష్మి, ఆలయ చైర్మన్ అనుగీత,ఈవో రవి కుమార్ లు తెలిపారు . అమ్మవారికి కానుకలు రూపంలో వచ్చిన ఆదాయంను అమ్మవారి ఆలయ ఖాతాలో జమ చెయనున్నట్లు తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయం వద్ద అన్ని వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజిత రమేశ్, డైరెక్టర్ చెక్కల నరేశ్, నర్సింలు, వెంకట్ రాంరెడ్డి, రాజు, జనార్ధన్ రెడ్డి, కిషన్, ఆగమల్లు, మాజీ చైర్మన్ లక్ష్మి నర్సింహా రెడ్డి,ఆలయ సిబ్బంది మహేందర్ రెడ్డి, కనకయ్య, హరిబాబు, సుధాకర్, చందు, చిన్నా, పూజారులు మల్లయ్య, లక్ష్మణ్, కొండయ్య, తిరుపతి, గోవర్ధన్ ఉన్నారు.

# పెదగొల్లపాలెం విద్యార్థిని ప్రతిభ

- జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో పెద్ద గొల్లపాలెం తృతీయ స్థానం
- విద్యార్థులకు అభినందించి బహుమతులు అందజేస్తున్న జిల్లా కలెక్టర్, ఎంపీ




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** జిల్లాస్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో పెద్ద గొల్లపాలెం హై స్కూల్ విద్యార్థి ఏంజెల్ తృతీయ స్థాయి సాధించడం సంత సుదాయకమని ఎంపీడీవో, ఎంఈఓ అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా విద్యాశాఖ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదగొల్లపాలెం కు చెందిన లో 9వ తరగతి చదువుతున్న యారం ఏంజెల్ తృతీయ స్థానాన్ని పొందింది ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ మరియు ఎంపీ తన్నీటి. కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా ఏంజెల్ సర్టిఫికెట్ మరియు 2000 రూపాయల నగదు, మరియు చక్కని పుస్తకాలను బహుమతిగా అందుకోవడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యలో విద్యార్థులు ఇంకా ముందుండి పురుషుల కన్నా మహిళలే ప్రతి పోటీలలో ముందుంటున్నారని వాళ్లకి ప్రోత్సహించడం కోసం ఎప్పుడూ ముందు ఉంటానని అన్నారు. తదుపరి విద్యార్థిని ఏంజెల్ ను పాఠశాల లో పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయిని పి.సుభాషిణి మరియు ఉపాధ్యాయులు దత్ ,వెంకటేష్ , మల్లికార్జున రెడ్డి బాపూజీ శ్రీనివాసరావు నాగరాజు, ఆదంబీ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థులకు డిజిటల్ బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు డిజిటల్ బోధనపై మూడు రోజుల గణిత మరియు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు శుక్రవారం శిక్షణను ముగింపును కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి లావూరి బాలు, కోర్స్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థులకు AI కృత్రిమ మేధస్సు, పైథాన్, ఆడినో, యంనో కోడింగ్ ఆధారిత విద్యను అందించడం కోసం ప్రభుత్వం ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, కావున విద్యార్థులకు విద్యాబోధనలో ఎంతో గాను ఉపయోగపడుతుందని అన్నారు. పూర్వం పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అప్పటి గురువులు పండ్లు, కాయగూరలు, జంతువులు, పక్షుల గురించి పాఠాలు చెప్పేప్పుడు పండ్లు, కాయగూరలను తెప్పించి వారికి చూపించేవారని, కూడికలు, తీసివేతలు చెప్పేప్పుడు గోలీలు, రాళ్లను తీసుకుని వివరించేవారని, అలా చెబితే పిల్లల మనసుకు హత్తుకుంటుందన్న అంచనాతో అప్పట్లో బోధన కొనసాగేదని, తర్వాత పుస్తకాలు వచ్చాక ఉపాధ్యాయులు విద్యార్థులకు బాగా వివరిస్తున్నా, కొంతమంది పిల్లలు అర్థం చేసుకోలేకపోతున్నారని అన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు చదవడమే రావడం లేదని, వీటన్నింటి పరిగణలోకి తీసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ విద్యా విధానాన్ని ప్రోత్సహిస్తున్నాయని, ప్రస్తుతం పిల్లల్లో డిజిటల్ పాఠాలు చూడటం, వినడంపై విద్యార్థులు చాలా ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు మాధవి, ఉమారాణి, జ్యోతి, సువర్ణ, గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, తావూరియా, ఉపేందర్, ప్రశాంతి, సంతోష్, స్పందన, శ్రీనివాస్ రెడ్డి, పండిత్ రెడ్డి, రాంరెడ్డి, సునంద, పార్వతి, నాగలత, పద్మ, వెంకట మహేశ్వర్, శేఖర్ రెడ్డి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ పవర్ పోస్టర్ ఆవిష్కరణ



- వైసీపీ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ పవర్ పోస్టర్ ఆవిష్కరణ
- ఆవిష్కరించిన గాదె మధుసూదన రెడ్డి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు) :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వీకరించు కోటి సంతకాల సేకరణ పోస్టర్ ను ఆవిష్కరించి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాల గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని కోరిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త మరియు రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే పార్టీ వైఎస్ఆర్సిపి అని అన్నారు అదేవిధంగా ప్రజల కోసం ఎంత దూరమైనా సరే పోరాటం చేస్తామని గాదె మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బండారు ప్రభాకర్, రాష్ట్ర యూత్ వింగ్ కార్యదర్శి ఉప్పలపాటి అనిల్ చౌదరి,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి అట్లూరి వెంకయ్య,మార్టూరు టౌన్ అధ్యక్షులు గంగయ్య, మార్టూరు మండల ఉపాధ్యక్షులు బండి రామయ్య,ఖాదర్ బాషా, తూములూరి సురేష్ బాబు, అట్లూరి జైపాల్,అట్లూరి కృష్ణారావు,రమేష్, దుడ్డు ప్రసన్న,బుజ్జి నాయక్,రాజేష్, అంజిబాబు,మోషే అహమద్, నాగేశ్వరరావు,సుబ్బారెడ్డి మరియు బ్రహ్మారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 10 :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఏపిఎం నర్సయ్య, తాజా మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తిగుల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే మునిగడప, చాట్లపల్లి గ్రామాల్లో ఏఓ వసంతరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండేలా ప్రతి గ్రామంలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రైతులు వాన కాలం సీజన్ లో పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు దయానంద్ రెడ్డి, ఎల్లారెడ్డి, కిష్టయ్య, అశోక్, కిష్టయ్య, బిక్షపతి గౌడ్, నరసయ్య, గ్రామ కార్యదర్శి నరేందర్, గ్రామ మహిళా సమైఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ, పరమేశ్వరమ్మ, ఐకెపి సిబ్బంది రేణుక, కల్పన, రజిత, రమేష్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# రాయితీపై రైతులకు మొక్కజొన్న విత్తనాలు

**జాతీయ ఆహార భద్రత మిషన్ కింద కేటాయింపు**



**నేటి సాక్షి, బెజ్జంకి: :** జాతీయ ఆహార భద్రత మరియు పోషణ మిషన్ పథకంలో భాగంగా 2025 యాసంగి సీజన్‌కు రైతులకు రాయితీపై మొక్కజొన్న విత్తనాలు కేటాయించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం తెలిపింది. మొత్తం 12 క్వింటాళ్ల (300 ప్యాకెట్లు) విత్తనాలు ఈ సీజన్‌లో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని బెజ్జంకి మండల అగ్రికల్చర్ అధికారి బండ సంతోష్ తెలిపారు. రైతులు తమ భూమి పత్రాలు, ఆధార్ జిరాక్స్‌తో సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి AEO ని సంప్రదించి విత్తనాలు పొందవచ్చని సూచించారు. విత్తన రకం జాతీయ విత్తన సంస్థ NSC ద్వారా విడుదలైన CT 4260 కాగా, ఒక్కో బ్యాగు బరువు 4 కిలోలు ఉంటుంది. బ్యాగు పూర్తి ధర రూ.1380 కాగా, రూ.400 సబ్సిడీతో రైతు చెల్లించవలసిన మొత్తం రూ.980 మాత్రమే అని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడిని సాధించాలని ఎంఏఓ తెలిపారు.

# బండి సంజయ్‌ని కలిసిన బీజేపీ నాయకులు

**స్థానిక ఎన్నికలపై, రైతు సమస్యలపై చర్చ**




**నేటి సాక్షి, బెజ్జంకి :** భారతీయ జనతా పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షుడు కోలిపాక రాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి శుక్రవారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నిలుపుదల పరిస్థితులపై చర్చ జరిగింది. కార్యకర్తలు, నాయకులు నిరుత్సాహ పడకూడదని బండి సంజయ్ సూచించారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రజలు బీజేపీకి అనుకూలంగా ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని, గ్రామ స్థాయిలో బీజేపీ కార్యకర్తలు ప్రజలకు అండగా ఉండాలని మంత్రి సూచించారు. ఇటీవల అధిక వర్షాల కారణంగా నష్టపోయిన వరి, పత్తి రైతులకు సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు, పత్తి మిల్లులు రైతుల పంటను కొనుగోలు చేసేలా స్థానిక నాయకులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండడం చాలా సంతోషదాయకం అని కర్లపాలెం మండల ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్లపాలెం మండలంలోని వివిధ పాఠశాలల ఆటల పోటీలలో ప్రతిభకనబరచిన బాలికలకు బహమతులు అందజేశారు. పౌష్టికాహారంను ప్రదర్శించి గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యరం వనజ, తహశీల్దార్ షాకిర్ పాషా,ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, సీడీపీఓ లక్ష్మీపార్వతి,మండల విద్యాశాఖాధికారి విజయశ్రీ,ప్రధానోపాధ్యాయులు పి.విజయభాస్కర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి,కార్యదర్శి సునీత,ఐసీడీస్ సూపర్వైజర్స్ నాగమల్లేశ్వరి,శేషుకుమారి, సౌజన్య అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు